ANDHRA JYOTI, VIJAYAWADA Regd; No. HVJ 37

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

★★★ Telephones: 74212, 74343

సంపుటి 15
సంచిక 98

విజయవాడ, అక్టోబరు 9, 1974 బుధవారం

4 పేజీలు
25 పైసలు

Dept. of Education ... Relations ... ఉదయం
12.1985

అత్యవసర సమయాలలో అజ్ఞాతశక్తి

లండన్, అక్టోబరు 8—కొన్ని అత్యవసర సమయాలలో మానవునికి ఏదో ఒక అజ్ఞాతశక్తి అవసరమైంది. అతనిని ఎంతో బలవంతుడిని చేస్తుందని నేడిక్కడ జరిగిన సంఘటన రుజువుచేసింది.

కారుక్రింద వండుకుని బాగుచేస్తున్న ఒకవ్యక్తి. కారుకు అమర్చిన జాక్ జారిపోగా అతనిని మృత్యువునుంచి 15 ఏళ్ళ వయస్సుగల బాలిక రక్షించిన ఉదంతం ఒకటి నేడిక్కడ జరిగింది. నాన్సీ అనే బాలిక రెండు నిమిషాలసేపు 700 కిలోల బరువున్న కారును చేతులతో ఎత్తివట్టి, కారుక్రింద బాగుచేస్తున్న వ్యక్తి తప్పుకోగల్గడానికి దోహదం చేసింది. ఆ బాలిక కారును రెండు నిమిషాలు పట్టివుంచకపోయినట్లయితే, కారు యాక్సిల్, కారుక్రిందవున్న వ్యక్తి గుండెపైపడి, తీవ్రగాయాలను సృష్టించి వుండేదే.

ఇల్లాలి ఫోన్ పిలుపు-భర్త ఆరోగ్య క్షీణత

న్యూఢిల్లీ, అక్టోబరు 8—భర్త ఆఫీసు పనిలో నిమగ్నమై వున్నపుడు పిచ్చాపాటీ మాట్లాడుకునేందుకు భార్య చేసే ఫోన్లవల్ల భర్తకు ఆరోగ్యం చెడిపోతుంది.

ఎత్చిను జర్మనీ శాస్త్రవేత్త ఒకరు ఈ విషయం తెలిపినట్టు బాగ్దాద్ అబ్జర్వర్ పత్రిక వ్రాసింది. భార్యనుంచి ఫోన్ వచ్చిన అనంతరం, భర్త నాడి వేగం నిమిషానికి 100 సార్లు కొట్టుకున్నట్టు నమోదయినదట. మామూలుగా నాడిస్పందన 50 నుంచి 80 మధ్య పుంటుందని ఆ పత్రిక తెలియజేసింది. అయితే శాస్త్రవేత్త పేరును పత్రిక వెల్లడించలేదు.

తెలంగాణాలో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి 675 లక్షలు కేటాయింపు

ఉన్నతవిద్య, పరిశ్రమలకు 225 లక్షలు మంజూరు చేసినట్టు శ్రీ జగన్నాథరావు వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 8— తెలంగాణా ప్లానింగ్, డెవలప్‌మెంటు కమిటి వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి 675 లక్షలు, ఉన్నత విద్య, పరిశ్రమలకు 225 లక్షలు కేటాయించింది.

ఆ కమిటీ చైర్మన్ శ్రీ జగన్నాథరావు నేడొక ప్రకటనచేస్తూ షెడ్యూల్డ్ ప్రతిపాదిత పథకం క్రిందతెలంగాణాప్రాంతానికి కేటాయించిన మొత్తం 900 లక్షల రూపాయలలోపై కేటాయింపులు జరిగినట్టు చెప్పారు.

ప్లానింగ్ శాఖ జరిపిన సర్వేలో తెలంగాణాలోని మొత్తం 72 తాలూకాలలో 60 తాలూకాలను వెనుకబడిన తాలూకాలుగా గుర్తించినట్టు చెప్పారు. మిగతా 13 తాలూకాలను ఒక్కొక్క తాలూకాకు లక్ష రూపాయల చొప్పున తాత్కాలికగ్రాంటు యిచ్చినట్టు, ఆ మొత్తాన్ని ఆయా జిల్లాలనుంచి తీసుకొనగలరని శ్రీ జగన్నాథరావు తెలియజేశారు.



లంచగొండి ఉద్యోగుల అరెస్టులు జరుగుతున్నట్టు వెదురుమదురుగా వార్తలు వస్తున్నాయి

రాష్ట్రంలో 313 మందికి నోటీసులు

ఆదాయం పన్ను అధికారుల చర్య

హైదరాబాద్, అక్టోబర్ 8—భూములు, తదితర ఆస్తుల విక్రయం, బదలాయింపుల సందర్భంగా విలువ తక్కువ చేసి చూపినందుకు ఆంధ్రప్రదేశ్ మొత్తం మీద ఇప్పటికి 313 మందికి ఇక్కడి ఆదాయం పన్ను అధికారులు నోటీసులు జారీచేశారు.

ఆదాయం పన్ను శాఖ కమిషనరు శ్రీ ఎం. డి. వర్మ నేడు యు. ఎన్. ఐ. ప్రతినిధికి ఈ విషయం తెలియజేస్తూ, వీటిలో రెండు కేసులకు సంబంధించి ఇప్పటికే ఆస్తుల స్వాధీనం జరిగిందని, కేసులు ప్రస్తుతం ట్రిబ్యునల్ విచారణలో వున్నాయని చెప్పాడు. త్వరలోనే మరి అయిదుగురి ఆస్తిని స్వాధీనం చేసుకోవస్తున్నట్టు ఆయన చెప్పారు.

40 కేసులలో పరిశీలన పూర్తి అయిందని మిగతా కేసులు ఇంకా వివిధ దశలలో వున్నాయని శ్రీ వర్మ వివరించారు. ఈ విధంగా నోటీసులు జారీచేసిన వారిలో డాక్టర్లు, ఆస్తి క్రయవిక్రయ ఏజంట్లు, కంట్రాక్టర్లు, వ్యాపారులు, సినీనటులు వున్నారు. టీవీల స్మగుల్డ్ వస్తువుల వ్యాపారంచేస్తున్నాడనే ఆరోపణపై ఆంధ్రేతర భద్రతాచట్టంకింద నిర్బంధించిన వ్యక్తికి సంబంధించిన కేసు కూడా వీటిలో వున్నాయి.

జంటనగరాలు, ఇతర పెద్ద పట్టణాలలో భూముల క్రయ విక్రయాలకు సంబంధించి అధికంగా ఆస్తి విలువ తక్కువ అంచనా చూపడం జరిగిందని ఇన్‌స్పెక్టింగ్ అసిస్టెంట్ కమిషనరు శ్రీ ఎస్. దాసుర్ల హన్మయ్య చెప్పారు.

పెక్కు సందర్భాలలో జరిగిన విశేష మేమిటంటే, అస్తుల కొనుగోలు, విక్రయాలు మహిళల పేర్లు మీదుగా జరుపుచూ ఆదాయం పన్ను అధికారులు ఈ విషయమై క్షుణ్ణంగా పరిశీలన జరుపుతున్నారు.

ఒక సందర్భంలో, హైదరాబాద్‌నగరం మధ్యలోవున్న ఒక భూమి రిజిస్ట్రేషన్ సందర్భంలో దాని విలువ 3.5 లక్షలుగా చూపడం జరిగింది. అయితే దాని మార్కెట్ విలువ అయిదు లక్షలు అదే విధంగా, ఒక సినీనటుడు చెప్పుకోదగ్గ మొత్తంలో చెల్లిస్తే పెట్టుబడి గురించి కూడా పరిశీలన జరుపుతున్నట్టు ఆయన చెప్పారు.

పెక్కు సందర్భాలలో అస్తి విలువ తగ్గించి చూపడం జరిగిందని, మరి పెక్కు సందర్భాలలో ఈ వ్యత్యాసం 30 నుంచి 60 శాతం వరకు వున్నదని ఆయన తెలియజేశారు.

పరిశీలన జరుపుతున్న మొత్తం కేసుల వివరంలో, వాటి మార్కెట్ విలువ 203 లక్షల రూపాయలు వుండగా, వాటి విలువ 120 లక్షల రూపాయలుగా చూపడం జరిగింది.

ఎంత తక్కువ అంచనా చేసినప్పటికీ, ఆదాయంపన్ను, సంపదపన్ను, బహుమతి పన్ను, స్టాంపుడ్యూటీల కింద ఎగవేసినది 20 నుంచి రెండు లక్షల వరకు వుంటుందని అంచనా.

తొమ్మిది తెలంగాణా జిల్లాలు, నాలుగు రాయలసీమ జిల్లాలలోను నమోదుఅయిన 203 కేసులలో, 23 లక్షలు తక్కువ అంచనా వున్నవి. కాగా, సంపన్న ప్రాంతాలుగా పేర్కొనబడుతున్న కొన్నా జిల్లాలలో కట్టిన 113 కేసులలో మాత్రమే తక్కువ అంచనా కట్టిన ఆస్తి విలువ 01 లక్షలుగా వుంది.

రైల్వే ఉద్యోగుల తొలగింపు చట్టవిరుద్ధం: హైకోర్టు తీర్పు

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 8— దక్షిణ రైల్వే గుంతకల్లు డివిజన్‌లో ఉద్యోగి శ్రీ జి. జగదీశ్వరరెడ్డి, మరి కొన్ని వందల మంది కార్మికులు దాఖలు చేసుకున్న రిట్ పిటిషన్లను అనుమతించి, వారిని సర్వీసులనుంచి తొలగించడం చట్టవిరుద్ధమని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి శ్రీ అల్లాడి బుచ్చిస్వామి నేడు తీర్పు చెప్పారు.

ఈ కార్మికులందరూ క్యాజువల్ లేబర్. 1974 మే నెలలో జరిగిన రైల్వే సమ్మె సందర్భంగా వీరందరిని సర్వీసులలో నుంచి తొలగించారు తమను ఉద్యోగాలలో నుంచి తొలగించడం న్యాయవిరుద్ధమని వారు రిట్ పిటిషన్లు దాఖలు చేశారు.

సర్వీసులనుంచి తొలగిస్తూ యిచ్చిన నోటీసులు, పారిశ్రామిక వివాదాల చట్టంలోని 25 (ఎఫ్), 25 (జి) సెక్షన్ కింద న్యాయవిరుద్ధమని ఆ తీర్పులో పేర్కొన్నారు. ఉద్యోగాలనుంచి తొలగించడానికి కారణాలు తెలియజేయలేదని, 2) ఎఫ్ (బి) సెక్షన్ కింద నష్టపరిహారం చెల్లించలేదని, 3) ఎఫ్ (బి) సెక్షన్‌లో తెలియజేసినట్టు "చివరకు వచ్చిన వారు ముందు వెళ్ళాలి" అన్న సూత్రం వర్తించదని న్యాయమూర్తి అభిప్రాయపడ్డారు.

క్యాజువల్ లేబర్ తాత్కాలిక ఉద్యోగుల హోదా సంపాదించారు. అందువల్ల మూడుమ్మడిగా తొలగించటం రిజెక్టు చేయటం కిందకు వస్తుందని అన్నారు. తాత్కాలిక ఉద్యోగిని సర్వీసు నుంచి నిబంధనల ప్రకారం తొలగించడానికి వీలున్నప్పటికీ, ఆ నిబంధనలు, రాజ్యాంగంలోని 311 నిబంధన ప్రకారం పరిశీలన జేయడానికి వీలులేదని, ప్రతి కేసు విషయం విడిగా పరిశీలించాలని న్యాయమూర్తి గుర్తుజేశారు.

ఒక ఉద్యోగి ప్రవర్తన పైనగాని, నిజాయితీపైనగాని అతనిపై చర్యతీసుకున్నట్టుగా పరిగణించవచ్చు. అటువంటప్పుడు ప్రొబేషనర్ అయినా, తాత్కాలిక ఉద్యోగి అయినా చర్య తీసుకోవచ్చునని జడ్జి అభిప్రాయపడ్డారు.

సర్వీసుల నుంచి తొలగించడంరాజ్యాంగ విరుద్ధమని, రాజ్యాంగంలోని 14, 16 నిబంధనలను ఉల్లంఘించడమని న్యాయమూర్తి తమ తీర్పులో తెలియజేశారు

లోకం తీరు

ఈ నెల రోజులు ఏదీ దసరా మామూలో ఏది లంచమో తెలియదు ఎవర్ని అని పట్టుకుంటాం

ఆహారధాన్యాల ధరలు 43.5 శాతం పెరుగుదల

ఆగస్టుతో అంతమైన 12 నెలల కాలంలో

న్యూఢిల్లీ అక్టోబరు 8— ఆగస్టు 24తో అంతమైన సంవత్సరం కాలంలో ఆహార ధాన్యాల ధరలు 43.5 శాతం పెరిగిపోయినట్టు అధికారవర్గాల వారు తెలిపారు.

ఇదే కాలంలో, అన్ని రకాల వస్తువుల ధరలు గణనీయంగా పెరిగాయి. ఆహార విభాగంలో 27 శాతం పెరుగుదల సంభవించగా ఇంధనం, విద్యుత్‌తు సంబంధించి, 62.8 శాతం పెరిగింది. సంవత్సరం మొత్తంమీద అంతకుముందు 12 నెలలలో 20 శాతం పెరుగగా, ఈ కాలంలో 29.8 శాతం ధరల పెరుగుదల సంభవించింది.

ఆహార పదార్థాల విభాగంలోనే చూచినట్లయితే, ధాన్యాలు 43.5 శాతం, చేపలు, గుడ్లు, మాంసం 40 శాతం, ఇతర ఆహార పదార్థాలు 31 శాతం పెరిగిపోయాయి.

మిడి పెట్రోలు దిగుమతి ధర పెరగడం వల్ల ఇంధనం, విద్యుత్శక్తి ధర 62.3 శాతం, నూనె 32.5 శాతం, లోహాలు 28.7 శాతం అవిసె నూనె 47.5 శాతం పెరిగిపోయింది

అంతకుముందు 12 నెలలు-1973ఆగస్టు 26తో అంతమైనది—కాలంలో చూస్తే-ఆహార పదార్థాలు 21.7 శాతం, పారిశ్రామిక ముడి సరుకులు 56.8 శాతం పెరిగాయి.

ఈ సంవత్సరం-ఆగస్టు 24 తో అంతమైన నాలుగు వారాల కాలంలో సామాన్య ధరల సూచి 2.1 శాతం పెరిగింది. అంతకు ముందు సంవత్సరం ఇదే కాలంలో 1.5 శాతం పెరుగుదల మాత్రం సంభవించింది.

ఈ నాలుగు వారాల కాలంలో మద్యం, పొగాకు, ఇంధనం, విద్యుత్ మినహా మిగతా అన్నిరకాల వస్తువుల ధరలు పెరిగాయి. వినియోగానికి వీలయిన వస్తువులు 1.5 శాతం పెరగ్గా, ముడి వస్తువులు 4.7 శాతం, యంత్రాలు, రవాణా సామగ్రి 5.4 శాతం పెరిగాయి.

ధూళ్‌పేటలో దొంగసారా బట్టీలపై పోలీసు దాడులు

రెండు లక్షల విలువైన సరకు నిర్మూలన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 8— నగరంలో దొంగ సారా యథారీతి ప్రధాన కేంద్రమైన ధూళ్‌పేటలో పోలీసులు, ఎక్సైజు శాఖ అధికారులు గత రెండు రోజులుగా సంయుక్తంగా జరిపిన దాడులలో రెండు లక్షల రూపాయల విలువైన ఆస్తులు నాశనం చేయడమో, స్వాధీనం చేసుకోవడమో జరిగింది.

300 మంది పోలీసులు, అధికారులు, వంద మంది ఎక్సైజుఅధికారులు, డిప్యూటీ పోలీసు కమిషనర్లు శ్రీ విజయరామారావు, శ్రీ వి.ఎస్. మూర్తి, డిప్యూటీ ఎక్సైజు కమిషనర్ శ్రీ సమర్‌జిత్‌రాయల నాయకత్వంలో ఈ దాడులు జరిపారు ఎక్సైజు విజిలెన్స్ విభాగం ప్రత్యేక అధికారి డి. బి. డి. శ్రీ ఎం. ఇ. రెడ్డి ప్రత్యక్ష పర్యవేక్షణ జరిపారు

మొత్తం 1284 ఇళ్ళు సోదాచేశారు. ఏడు నాటీలను స్వాధీనంచేసుకున్నారు. 196 కేసులు నమోదుచేయడం జరిగింది.

1080 లీటర్ల సారాయి, 508520 లీటర్ల బెల్లపు పాకం మొలాసిస్ ధ్వంసంచేశారు. 2) కిలోల అమ్మోనియం క్లోరైడ్ స్వాధీనపుచ్చుకున్న 15 పెట్టెలను, అయిదు పెట్టెల కరక్కాయలు 01 బ్యారల్స్ 24 కుండలు పట్టుబడినాయి. ఇద్దరిని అరెస్టు చేశారు.

కర్నాటక మంత్రి గడ్డిబొమ్మ దహనం

బెంగుళూరు, అక్టోబర్ 8— పైర్చేటు వైద్య కళాశాలలో అడ్మిషన్లను విరాళాలు వసూలు చేయడాన్ని నిరసిస్తూ బెంగుళూరు సిటీ యూత్ కాంగ్రెసు సభ్యులు నేడిక్కడ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ హెచ్. సిద్ధవీరప్ప, ఆరోగ్య శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ సక్సేనాల గడ్డి బొమ్మలను మెడికల్ కాలేజి ఎదుట తగులబెట్టారు.

శ్రీ సిద్ధవీరప్పను రాష్ట్ర మంత్రివర్గం నుంచి తొలగించాలని కోరుతూ వారు ఒక మెమొరాండాన్ని ప్రధాని శ్రీమతి గాంధికి పంపారు.

స్వర్గీయ కృష్ణమీనన్ చితాభస్మం

అక్టోబరు 11 న నాగరంలో నిమజ్జనం

న్యూఢిల్లీ, అక్టోబర్ 8— స్వర్గీయ శ్రీ వి. కె. కృష్ణమీనన్ చితాభస్మం ఇక్కడనుంచి 11 వ తేదీన త్రివేంద్రంలో నిమజ్జనం తీసుకువెడతారు. చితాభస్మంలో కొంత భాగాన్ని కోజికోడ్ సమీపంలోని ఆయన స్వగ్రామానికి, కొంత భాగాన్ని బొంబాయి తీసుకువెడతారు.

త్రివేంద్రం తీసుకువెళ్ళిన చితాభస్మాన్ని కన్యాకుమారిదగ్గర సాగరంలో నిమజ్జనం చేస్తారు ప్రజలు తమ నివాళి అర్పించేందుకు వీలు. ఎల్లుండి చితాభస్మాన్ని ఆయన నివాసంలో వుంచారు.

శ్రీ చవాన్ తిరిగి న్యూఢిల్లీ రాక

న్యూఢిల్లీ, అక్టోబర్ 8—ఆర్థిక మంత్రి శ్రీ వై. బి. చవాన్ ప్రవేశపెట్టిన ద్రవ్యాలు వార్షిక సమావేశంలో పార్లమెంట్ తర్వాత కాపిటలైజేషన్‌పంచి నేటి ఉదయం ఇక్కడికి తిరిగి వచ్చారు. ఆయన లుచ్చాలో జరిగిన కాపిటల్ అర్థిక మంత్రుల సమావేశానికి కూడా హాజరైనారు.

భూసారం గురించి వివరాల సేకరణకు కమిషన్ ఏర్పాటు

న్యూఢిల్లీ, అక్టోబరు 8— దేశంలో భూములు, భూసార భోగట్టా గురించి అంచనాలు చేయడం, వాటిని నిర్వహించడానికి సంబంధించిన విధానాలను రూపొందించే నిమిత్తం కేంద్ర భూమివినియోగసంఘాన్ని నెలకొల్పనున్నారు. ఈ సంఘం వ్యవసాయంపై మంత్రివర్గం ఉప సంఘంతో ప్రత్యక్ష సంబంధాలు కలిగి వుంటుంది.

ఈ సంఘం వ్యవస్థ ఏర్పాటు గురించి నిర్ణయించే నిమిత్తం కేంద్రం నియమించిన కమిటీ తన తుది నివేదికను రూపొందించింది. ఈ నివేదిక ప్రస్తుతం ఆమోదం నిమిత్తం మంత్రివర్గం ముందుంచుతారు.

దేశంలో భూమి నిర్వహణకు సంబంధించిన సమస్యలను సమగ్రంగా వాటిపై వివిధదృష్టాంతులలో లగిన శ్రద్ధవహించేబాధ్యత భూమి వినియోగ సంఘానికి అప్పగించాలని కమిటీ సూచించింది

భూసార పరీక్ష నిర్వహణ ఎత్తకాలకు కావలసిన కార్యక్రమాలను ఈ సంఘం రూపొందించి దేశంలోని వివిధ ప్రాంతాల మధ్య ప్రాధాన్యతలను నిర్ణయించడానికి వాటికి తక్షణ దీర్ఘకాలిక పరిష్కార మార్గాలను సూచించడానికి ఈ సంఘం ప్రయత్నిస్తుంది

అయిదవ ప్రణాళికలో భూసార పరీక్షలు నిర్వహణకు ఎత్తకాలపు వెయ్యి కోట్లు కేటాయించారు

ఈ సంఘం తక్షణం దృష్టిని కేంద్రీకరించడానికి దేశం మొత్తంమీద 20 శీర్షికలను కమిటీ నిర్ణయించింది

ఈ సంఘంలో వ్యవసాయ, సామాజికాభివృద్ధి, సహకార, విద్యా, వైద్యపరిపాలన, విద్యుచ్ఛక్తికాలు కార్యదర్శులు సభ్యులుగా వుంటారు. ప్రణాళిక, అర్థిక శాఖల కార్యదర్శులు కూడా సభ్యులుగా వ్యవహరిస్తారు.

పూంచ్ రంగంలో పాకిస్తాన్ సేనలచే బంకర్ల నిర్మాణం

జమ్మూ అక్టోబరు 8— పూంచ్ రంగంలో వాస్తవంగా అదీనంలో వున్న రేఖకు పాకిస్తాన్ వైపున పాకిస్తాన్ సేనలు కొత్తగా కేంద్రాలను ఎర్పాటు చేసినట్టు, బంకర్లు నిర్మించినట్టు ఇక్కడకు వార్తలు అందాయి.

ఇండియా, పాకిస్తాన్ సేనల మధ్య ఇటీవల కొద్దిగా కాల్పులు జరిగినట్టుకూడా వార్తలు అందాయి. అయితే ఎవరికి ఎట్టి నష్టాలు సంభవించలేదు.

ఇండియా ఉపగ్రహం ప్రయోగంలో ఆలస్యం

ప్రాజెక్టు డైరెక్టర్ వెలడి

బెంగుళూరు, అక్టోబరు 8— భారత దేశంలో మొట్టమొదటిసారిగా నిర్మించిన తొలి ఉపగ్రహం ప్రయోగం రెండు మాసాల ఆలస్యం కావలదని భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ యు. ఆర్. రావు వెల్లడించారు. ఈ ఉపగ్రహాన్ని డిసెంబర్‌లో ప్రయోగించాలని మొదట నిర్ణయించుకున్నారు.

330 కిలోగ్రాముల బరువుగల ఈ ఉపగ్రహాన్ని రష్యాలోని ఒక రాకెట్ కేంద్రం నుంచి వచ్చే సంవత్సరం మార్చి నెలలో ప్రయోగించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

వాతావరణంలోను, భూమిపైన అవసరమైన అన్ని పరీక్షలు జాగ్రత్తగా నిర్వహించేందుకు తలెత్తుతుండటం వల్ల ఈ ఆలస్యం జరుగుతున్నట్టు డాక్టర్ రావు తెలియచేశారు.

ఉత్తర ఆంధ్రలో భారీ వర్షాలు

బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ఫలితంగా

న్యూఢిల్లీ, అక్టోబర్ 8— బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం నేటి ఉదయం 8-30 గంటలకు విశాఖపట్నంకు 200 కిలోమీటర్ల తూర్పుగా కేంద్రీకృతమై వున్నది. ఇది వాయవ్య దిశగా పయనించి నేటి రాత్రి ఉత్తర ఆంధ్ర, దక్షిణ ఒరిస్సాల మీదుగా వెళ్ళవచ్చునని ఇక్కడి వాతావరణ పరిశోధన కార్యాలయం ప్రకటించింది

దీని ఫలితంగా వచ్చే 36 గంటలలో ఉత్తరఆంధ్ర కోస్తాలోను దక్షిణ ఒరిస్సా మధ్యప్రదేశ్‌లలోను చిత్తసాగర్ డివిజన్‌లోను భారీవర్షాలు పడతాయి

20 కిలోగ్రాముల బంగారం స్వాధీనం

శ్రీకాకుళం జిల్లా గ్రామంలో

విశాఖపట్నం అక్టోబరు 8— శ్రీకాకుళం జిల్లాలోని సాలూరులో ఒక వర్తకుని గృహం నుంచి సెంట్రల్ ఎక్సయిజ్ అధికారులు 20 లక్షల రూపాయల విలువచేసే 20 కిలోగ్రాముల బంగారాన్ని నిన్న రాత్రి స్వాధీనం చేసుకున్నారు.

విశాఖపట్నం సెంట్రల్ ఎక్సయిజ్ అసిస్టెంట్ కలెక్టర్ శ్రీ ఎం. ధర్మయ్య సోదా కార్యక్రమాలను పర్యవేక్షించారు.

ఆదాయం పన్ను అధికారుల చర్య

బీహార్ బంద్‌లో రైల్వే ఆస్తి నష్టం

105 బోగీ పట్టాలు పెరికివేత

బరౌని, అక్టోబర్ 8— మూడు రోజుల బీహార్ బంద్ సందర్భంగా, ఈశాన్య రైల్వేలో 105 బోగీ పట్టాలు తొలగించబడి వున్నట్టు కనుగొనబడినవి రైల్వే ప్రతినిధి ఒకరు చెప్పారు.

ఎస్రాహా - మహేష్‌ఖుంట్ సెక్షన్‌లో ఎక్కువగా ఈ సంఘటనలు జరిగాయి మూడవ రోజున ఈ సెక్షన్‌లో 22 బోగీ పట్టాలను పరికిపేసినట్టు ఆయన చెప్పారు. ఇంకా చౌసా సెక్షన్‌లోని నారాయణపూర్, మస్సీ సెక్షన్‌లోని రాణా ఖిహ్‌పూర్ బరౌని సెక్షన్‌లోని పెహ్రాలలో ఈ సంఘటనలు అధికంగా జరిగాయి. ఈ సెక్షన్‌లలో రైల్వే క్యాబిన్‌లు కూడా నష్టం కలిగినట్టు ఆ ప్రతినిధి తెలిపారు

ఎస్రాహా, మహేష్‌ఖుంట్ స్టేషన్‌ల మధ్య రైలు పట్టాలు తొలగించడానికి యిత్నంచిన 20 మందిని అరెస్టుచేసినట్టు ఖగారియా నుంచి అందిన వార్త తెలుపుతున్నది.

చెరకుధర టన్నుకు 150

—రాష్ట్ర ఉత్పత్తిదార్ల సంఘం విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 8—రాష్ట్రంలో చెరకు ఉత్పత్తిదారుల సంఘం ప్రతినిధులు నిన్న, మొన్న ఇక్కడ ఆ సంఘం అధ్యక్షులు శ్రీ ఎం. నారాయణరెడ్డి అధ్యక్షతన సమావేశమై ఈ ఏడాదికి చెరకు ధర టన్నుకు 150 రూపాయలుగా నిర్ణయించాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

కేంద్ర ప్రభుత్వం టన్నుకు 85 రూపాయల ధర నిర్ణయించడంవల్ల ఉత్పత్తిదారులు ఎదుర్కొనే కష్టనష్టాలను వారు చర్చించారు ఈ నిర్ణయంవల్ల టన్నుకు అయిదు రూపాయలు మాత్రమే లాభం వుంటగిలదని వారు పేర్కొన్నారు

70 శాతం చక్కెర లేవీ చెల్లించి 30 శాతం చక్కెర బహిరంగ మార్కెట్‌లో ఇష్టంవచ్చిన రీతిలో అమ్ముకోవచ్చునన్న కేంద్ర ప్రభుత్వ విధానంవల్ల చెరకు ఉత్పత్తిదారులకే కాకుండా చక్కెర పరిశ్రమకు కూడా పెద్ద దెబ్బ తగిలిందని వారు అభిప్రాయం వెలిబుచ్చారు.

ప్రభుత్వం తన విధానాన్ని పునఃపరిశీలించి మొత్తం చక్కెర అమ్మకంపై కంట్రోల్ రద్దుచేయాలని సూచించారు

సహకార చక్కెర ఫ్యాక్టరీలు గతసంవత్సరం చెల్లించిన ధరలు ప్రయివేట్ చక్కెర ఫ్యాక్టరీలు ఇంకా అమలుజరపనందుకు వారు తీవ్ర అభ్యంతరం తెలిపారు

ఉత్పత్తిదారులకు ఎరువుల ఎంపికే స్వేచ్ఛ కలిగించడానికి వీలుగా చక్కెర ఫ్యాక్టరీలు ఉత్పత్తిదారులు ప్రభుత్వ ప్రతినిధులతో ఒక సంప్రతింపుల సంఘాన్ని నియమించాలని సమావేశంలో తీర్మానించారు

అంధ్రప్రదేశ్‌కు 50 లక్షల లీటర్ల పారిశ్రామిక ఆల్కహాల్

శ్రీ కరుణానిధి ప్రకటన

మద్రాసు అక్టోబరు 8— ఆంధ్రప్రదేశ్‌కు 50 లక్షల లీటర్ల పారిశ్రామిక ఆల్కహాల్"ను సరఫరా చేయడానికి తమిళనాడు ప్రభుత్వం అంగీకరించినట్టు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి నేడు ఎత్తికల వారికి చెప్పారు

అంతకుముందు శ్రీ కరుణానిధితో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు చర్చలు జరిపారు. శ్రీ వెంగళరావు నగరంలో మూడురోజులు వుంటారు

తమవర్చలు లాంఛనప్రాయంగా జరిగాయని, విద్యాం సరఫరా చేస్తున్నందుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిని తాను పారిశ్రామిక ఆల్కహాల్" సరఫరా చేస్తున్నందుకు తనను శ్రీ వెంగళరావు ఎరిస్సరం అభినందించుకున్నామని శ్రీ కరుణానిధి చెప్పారు.

మరిపేద బ్లాక్‌లో పది గ్రామాల విద్యుదీకరణ

కేంద్ర సంస్థచే 9 లక్షలు మంజూరు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 8—వరంగల్లు జిల్లా మరిపేద బ్లాకులోని పది గ్రామాల విద్యుదీకరణకు గ్రామీణ విద్యుదీకరణ సంస్థ 9.64 లక్షల రూపాయలు మంజూరు చేసింది.

ప్రాజెక్టు ప్రాంతంలో మార్కెటింగ్, బ్యాంకింగ్ కేంద్రాల అభివృద్ధికి ఉద్దేశించిన మినీ స్కీమ్ క్రింద ఈ కొత్త ప్రాజెక్టును మంజూరు చేశారు

ఇది రెండేళ్ళలో పూర్తి అవుతుంది. అప్పుడు 200 ఎంపుపంపులు, 15 చిన్న పరిశ్రమలు విద్యుచ్ఛక్తి సరఫరా జరుగుతుంది. ఇది కాకుండా 550 గృహాలకు, దుకాణాలకు విద్యుచ్ఛక్తి సరఫరా జరుగుతుంది. 180 వీధి దీపాలకు కూడా విద్యుచ్ఛక్తి సరఫరా జరుగుతుంది

ప్రాసిక్యూషన్ విషయాలకు ప్రత్యేక విభాగం ఏర్పాటు

న్యాయశాఖ మంత్రి శ్రీ అసిఫ్‌పాషా వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 8— ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలలోని ప్రాసిక్యూటింగ్ ఆఫీసర్ల ఉద్యోగ నిబంధనలలో ఏకీకరణను కొనసాగించే అంశాన్ని రాష్ట్రప్రభుత్వం పరిశీలిస్తున్నది.

ప్రస్తుతం తెలంగాణా ప్రాంతంలో ప్రాసిక్యూటింగ్ ఆఫీసర్లు వారికి సంబంధించిన జిల్లా పోలీసు సూపరింటెండెంట్లు కంట్రోలులో వుంటుండగా, ఆంధ్ర ప్రాంతంలో జిల్లా కలెక్టర్ల అధీనంలో వుంటున్నారు.

న్యాయస్థానాలు, జైళ్ళ శాఖ మంత్రి శ్రీ అసిఫ్‌పాషా నేడిక్కడ విలేకరులతో మాట్లాడుతూ, రాష్ట్రంలోని పబ్లిక్ ప్రాసిక్యూటర్ల వ్యవహారాలను క్రమబద్ధీకరించి చూడడానికి ఒక డైరెక్టరేటును ఏర్పాటు చేసే అంశాన్ని తాను పరిశీలిస్తున్నట్టు చెప్పారు.

ఈ డైరెక్టరేటు ఏర్పాటువల్ల ప్రాసిక్యూషన్ విభాగాలను మెరుగుపరుచడానికి దోహపడగలదని ఆయన అన్నారు

1967 లో "లాకమిషన్" రద్దయినప్పటి నుంచి న్యాయశాఖ చూస్తున్న పనులో కొంత భాగాన్ని ప్రాసిక్యూషన్స్ డైరెక్టరేట్‌కు అప్పగించడం జరుగుతుందని శ్రీ అసిఫ్ పాషా చెప్పారు. న్యాయశాఖలో సిబ్బంది అక్కడ పున్నందువల్ల. రాష్ట్రం అభిప్రాయం కోసం భారత ప్రభుత్వం పంపే వివిధ ముసాయిదా శాసనాలను న్యాయశాఖ అధ్యయనంచేసి, వ్యాఖ్యలు చేయడం కష్టంగావున్నదని శ్రీ పాషా చెప్పారు.

ప్రస్తుతం ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలలో ఎనిచేస్తున్న ప్రాసిక్యూటింగ్ అధికారుల హోదాలలో కూడా తేడాలు వున్నాయి కొత్త ఏర్పాటుకింద వారికి ఒకే రకమైన హోదాలు, బాధ్యతలు అప్పగిస్తారు

అద్దె భవనాలలో వసతి చాలకుండావున్న కోర్టుల విషయాన్ని శ్రీ పాషా ప్రస్తావిస్తూ నిధుల అందుబాటునుబట్టి కోర్టులకు పక్కా భవనాలను ఏర్పరిచే అంశంపై ప్రభుత్వం దృష్టి మరలించగలదని అన్నారు

జైళ్ళలో పరిస్థితుల విషయంలో ప్రభుత్వం వద్దవున్న నివేదికలను పరిశీలించడం జరుగుతుందని మంత్రితెలియచేశారు. జైళ్ళ శాఖ సిబ్బంది ఉద్యోగ నిబంధనలను మెరుగుపరచవలసిన అవసరం వుందని ఆయన అంగీకరించారు.

శ్రీనగర్‌లో బాష్పవాయు ప్రయోగం

శ్రీనగర్, అక్టోబర్ 8— సివిల్‌లైన్స్ ప్రాంతంలోని మౌలానాఆజాద్‌రోడ్ వెంట నేటి ఉదయం రాళ్ళు విసురుతున్న విద్యార్థుల గుంపును చెదరగొట్టేందుకు పోలీసులు బాష్పవాయువు తూటాలు ప్రయోగించారు.

నిషేధ టిక్కెట్ల ధరల పెరుగుదలకు నిరసనగా స్థానిక శ్రీ ప్రతాప్ కాలేజీ విద్యార్థులు ప్రదర్శన జరుపుతూ దౌర్జన్యం చేసి, పోలీసులపై రాళ్ళు విసరడం ప్రారంభించడంతో గొడవ మొదలైంది.

శ్రీ జయప్రకాశ్ నారాయణ్ చే నిరశనదీక్ష ప్రారంభం

పాట్నా, అక్టోబర్ 8— సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ

1974 అక్టోబర్ 9 బుధవారం	1974 అక్టోబర్ 10 గురువారం
శ్రీ ఆనంద నామ సంవత్సర నిజ భా. బు॥ అష్టమి. ఉ॥ 9-42 పునర్వసు. రా॥ 7-39 వర్జ్యం: ఉ॥ 8-16 లకు రా॥ 4-31 లకు	శ్రీ ఆనంద నామ సంవత్సర నిజ భా. బు॥ నవమి ఉ॥ 7-27 దశమి తె॥ 5-05 పుష్యమి సా॥ 5-57 వర్జ్యం: తె॥ 5-52 లకు

ఆంధ్రజ్యోతి

"తమసో మా జ్యోతిర్గమయ"

చిక్కు సమస్య

కేంద్ర ప్రభుత్వానికి గుజరాత్‌లో ఎదురైన చిక్కు సమస్యే బీహార్‌లో కూడా ఎదురైంది. అసెంబ్లీని రద్దుచేసి, రాష్ట్రపతిపాలన విధించడమా, మానడమా? ఇదీ ఆ సమస్య.

గుజరాత్‌లో ఈ సమస్య విషయంలో ఒక నిర్ణయానికి రావడానికి కేంద్రం రెండు నెలలకుపైగా కాలహరణం చేసింది. శాంతి భద్రతలు భగ్నమై, ఎంతో ప్రాణనష్టం, ఎంతో ఆస్తినష్టం జరిగిన తర్వాతగాని కేంద్రం అసెంబ్లీ రద్దుకు నిర్ణయించలేదు.

బీహార్‌లోకూడా ఒక దృఢనిర్ణయానికి రావడానికి కేంద్రం కాలహరణం చేస్తున్నది. గుజరాత్‌లోవలె బీహార్‌లో, మొన్నటి మూడు రోజుల బంద్ సందర్భంలో తప్ప, శాంతి భద్రతలు విచ్ఛిన్నమై పుండకపోవచ్చు. శ్రీ జయప్రకాశ్ నారాయణ్‌వంటి సర్వోదయ వాది నాయకత్వాన ఉద్యమం నడవడమే ఇందుకు ముఖ్య కారణమని అనుకోవాలి. ఇంతేకాక, గుజరాత్‌లోవలె బీహార్‌లో అసెంబ్లీకి అధిక సంఖ్యాకులు రాజీనామా లివ్వలేదు.

ఈ రెండు విషయాలలో తప్పిస్తే, గుజరాత్ పరిస్థితికి, బీహార్ పరిస్థితికి భేదం లేదు. అయినప్పుడు గుజరాత్‌లోవలె బీహార్‌లో కూడా ఒక నిర్ణయానికి రావడానికి కేంద్రం ఎందుకు వెనుకాడుతున్నది? ఏడు నెలలుగా నిర్విరామంగా ఉద్యమాన్ని ఎందుకు కొనసాగనిస్తున్నది?

నిజమే. గుజరాత్‌లో అసెంబ్లీని రద్దు చేసి, రాష్ట్రపతిపాలన విధించినంత మాత్రాన, శాంతిభద్రతల పరిస్థితి మెరుగుపడిందేమో తప్ప, తక్కిన విషయాలలో యథాపూర్వ పరిస్థితే కొనసాగుతున్నది. బీహారిలోనైనా ఇంతే జరుగుతుంది. గవర్నర్ మంత్రివర్గాన్ని తొలగించి, మరొక మంత్రివర్గాన్ని నెలకొల్పినా, పరిస్థితిలో మార్పు రాదు. అసెంబ్లీని రద్దుచేసి, తిరిగి ఎన్నికలు జరిపినా పరిస్థితి యథాప్రకారంగా కొనసాగదని హామీలేదు.

కాని, కేవలం ఈ కారణాన్ని పురస్కరించుకొని ఏ నిర్ణయానికి రాకుండా అనిశ్చిత పరిస్థితిని కొనసాగించడం అర్థం కలగడదు. బీహార్ నాయకత్వంలో మార్పు వుండబోదని, రాష్ట్రపతి పాలన విధించే ప్రసక్తి లేదని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ శర్మ పదే పదే ప్రకటిస్తున్నారు. బీహార్ పరిస్థితి సవ్యంగానే వున్నదని, దానిలో ఎట్టి మార్పు అక్కరలేదని ప్రజలను నమ్మించగోరడమే ఆయన ఉద్దేశమైతే అది ఆత్మవంచనే కాగలదు.

బీహార్ పరిస్థితి మార్పును తప్పక కోరుతున్నది. కాని, కేవలం మంత్రివర్గాన్ని తొలగించి, అసెంబ్లీని రద్దుచేసి, రాష్ట్రపతిపాలన విధించినంతమాత్రాన అట్టిమార్పు రాదు. గుజరాత్‌లో ఇందువల్ల ఎట్టి మార్పు రాలేదని ప్రభుత్వం స్వయంగానే ఒప్పుకున్నది. కాని, ఇందుకు బాధ్యత ఎవరిది? ప్రభుత్వానిదే కాదా?

బీహార్‌లోనే కాదు, నేడు దేశం మొత్తంలోనే పరిస్థితులు మార్పును కోరుతున్నాయి. అన్ని రాష్ట్రాలలో పరిపాలనాయంత్రాంగం అవినీతిమయమై పోయింది. ఈ అవినీతి తక్కిన అన్ని అనర్థాలకు కారణ మవుతున్నది. ప్రభుత్వం దృఢసంకల్పంతో వ్యవహరిస్తే పరిస్థితులను చక్కదిద్దడం అసాధ్యం కాదని ఇటీవల దొంగరవాణా దారులపై ప్రారంభించిన చర్యలు రుజువు చేస్తున్నాయి. పరిస్థితిని చక్కదిద్దవలసిన దృఢసంకల్పం పుండాలే గాని, దేశ పరిపాలనా రంగంలో చేయి పోయిన కిళ్ళాలన్ని తుడివివేయడం అంత కష్టం కాదు.

బీహార్‌లో మంత్రివర్గాన్ని బర్తరఫ్ చేయడం ప్రతిపక్ష సంబంధించిన సమస్యగానే తీసుకున్నంత కాలం పరిస్థితిలో మార్పు రాదు. మంత్రివర్గాన్ని బర్తరఫ్ చేయడంతో పాటు పరిపాలనా యంత్రాంగాన్ని ప్రక్షాళనం చేయడానికి తక్షణచర్యలు ప్రారంభించినప్పుడు కేంద్రప్రభుత్వం ప్రతిష్ఠ తప్పక పెరుగుతుంది.

"అణుపరీక్ష శాంతికో, యుద్ధానికో నిర్ణయించడం అసాధ్యం": ఇండియా ప్రయోగంపై కిసింజర్ వివరణ

వాషింగ్టన్, అక్టోబర్ 8— అణ్వస్త్ర వ్యాప్తి నిరోధానికి సంబంధించి ఫ్రెంచి ప్రధాని శ్రీమతి గాంధితో చర్చలు జరిపే నిమిత్తం ఈ నెలాఖరులో ఇండియాలో పర్యటించనున్న అమెరికా విదేశాంగ మంత్రి డాక్టరు హెన్రీకిసింజరు నిన్న ఇక్కడ న్యూక్లియర్ క్లబ్‌లోని పాత, కొత్త సభ్యుల మధ్యగల వ్యత్యాసాలను వివరించారు.

పత్రికాగోష్ఠిలో, శాంతియుత ప్రయోజనాలకు అణుపరీక్షలు జరిపే వారికి, సైనిక ప్రయోజనాలకు అణ్వస్త్ర పరీక్షలు జరిపే వారికి మధ్య తేడాను అమెరికా గమనిస్తున్నదా అన్న ప్రశ్నకు ఆయన జవాబిస్తూ, అణుశక్తి సాంకేతిక పరిజ్ఞానం గతంలో లేని వారికి, ఆ పరిజ్ఞానాన్ని పెంపొందించుకున్న వారికిగల తేడాలను ప్రతిపాదు గమనించాలన్నారు.

"కొత్తగా అణుపరీక్ష జరిపే దేశానికి తాను జరిపే పరీక్ష గురించి ప్రాధాన్యత వుండవచ్చు. అప్పటికే అణుపరీక్షలు జరిపే దేశాల క్లబ్‌లో దానికి సభ్యత్వం వుంది గనుక ఆ ప్రాధాన్యత వుంటుంది.

అణు పరీక్షలు జరుపుతున్న దేశాలు, ఆ పరీక్షలను సైనిక ప్రయోజనాలకుపయోగపడు తున్నదీ లేదా తెలియపుండవచ్చు. అయితే, అటువంటి తేడా ఒకటి వాటి గురించడం అసాధ్యం" అని కిసింజరు అన్నారు.

ఇండియా గత మేలో జరిపిన అణు పరీక్ష శాంతియుత ప్రయోజనాలకోసమైనప్పటికి, ఆ పరీక్ష సైనికావసరాలకు జరిపినా, శాంతియుత ప్రయోజనాల కోసం జరిపినా తేడాలేదని అమెరికా భావిస్తున్నట్టు కిసింజర్ పేర్కొన్నారు.

పాత విధానాలకే ప్రస్తుత ప్రభుత్వం మద్దతు

అమెరికా, దాని మిత్రరాజ్యాలు తమను తాము రక్షించుకోగలగాలన్న నిక్సన్ వారి పాలనా విధానాలనే పోర్డ్ ప్రభుత్వం కూడా అనుసరిస్తుందని డాక్టరు కిసింజరు ధృవపరిచారు.

వియత్నాంలో అమెరికా యుద్ధం ఏ తరంగా, అమెరికన్ కాంగ్రెస్‌లో విదేశాలకు సహాయం చేసేందుకు అనుమతి పొందడానికి ప్రభుత్వం కొన్ని ఇబ్బందులు ఎదుర్కొనవలసి వస్తున్నదని కూడా ఆయన తెలిపారు.

అయితే, అమెరికావిధానాన్ని కొనసాగించడానికి అవసరమైన చర్యల గురించి అమెరికన్ కాంగ్రెస్ ముందుంచవలసిన బాధ్యత తనకు వున్నట్టు కూడా ఆయన చెప్పారు.

భూగర్భంలో అణ్వాయుధ పరీక్షలపై ఒప్పందం

భూగర్భంలో అణ్వాయుధాల పరీక్షలు జరపడానికి సంబంధించిన ఒప్పందాన్ని మరింత విస్తృతంచేసే నిమిత్తం మాస్కోలో చర్చలు ప్రారంభంకానున్నట్టు కిసింజర్ తెలిపారు.

లౌలుత ఈ చర్చలు మాజీ ప్రెసిడెంట్ నిక్సన్, రష్యా కమ్యూనిస్టు పార్టీ అధినేత బ్రెజ్నెవ్‌ల మధ్య జరిగాయి.

రష్యాకు గోధుమ అమ్మకం నిలిపివేత

రష్యాకు 50 కోట్ల డాలర్ల విలువైన గోధుమ అమ్మకాలను నిలిపివేస్తూ ఇటీవల ప్రెసిడెంట్ ఫోర్డ్ చేసిన ఉత్తర్వును ఆయన వివరిస్తూ, అమెరికాలో దుర్భిక్ష కారణాలవల్ల ఆహార ధాన్యాల ఉత్పత్తి కొంత తగ్గినందున ఈ చర్య కైకొన్నట్టు తెలిపారు.

రాక్‌ఫెలర్‌నుంచి 50 వేల డాలర స్వీకరణ

"అక్రమం కాదు అని న్యాయవాదులు చెప్పిన తర్వాతనే తాను నిక్సన్‌కోసం 1969 లో నెల్సన్ రాక్‌ఫెల్లర్‌నుంచి 50 వేల డాలర్ల బహుమతి అంగీకరించానని" డాక్టరు కిసింజర్ స్పష్టంచేశారు.

నిక్సన్ న్యాయవాదులు ఈ మేరకు తెలిపిన అభిప్రాయాలతోకూడిన పత్రాన్ని ఆయన పత్రికా గోష్ఠిలో విడుదల చేశారు.

గుజరాత్‌లో మరి నల్గురు దొంగవ్యాపారుల అరెస్టు

అహ్మదాబాద్, అక్టోబర్ 7— అంతరంగిక భద్రతా చట్టంకింద సూరత్‌లో నేడు మరి నల్గురు వ్యక్తులను అరెస్టుచేశారు. వీరితో గుజరాత్‌లో అరెస్టు చేసినవారిసంఖ్య 62 కు పెరిగింది.

బొంబాయిలో రెండు హోటళ్ళ సోదా ముగింపు

బొంబాయి, అక్టోబరు 7— ఆదాయపు పన్ను శాఖకు చెందిన 60 మంది దాకా ఆఫీసర్లు బొంబాయిలోని రెండు హోటళ్ళు, అందుకు నివాస భవనాలు సోదా చేయడం రెండవ రోజు నేడు పూర్తిచేశారు. ఈ హోటళ్ళ గత శనివారనాడు అంతరంగిక భద్రతా చట్టం కింద అరెస్టుచేసిన రాడ్‌లాల్‌వారంగ్‌కు చెందినవి.

ఈ సందర్భంగా అనేక వ్యాంకి లాకర్లకు అధికారులు సీళ్ళువేశారు. ఆరు విదేశీ టెలివిజన్ సెట్లు పెద్ద మొత్తంలో విదేశీ మనీ స్వాధీనంచేసుకున్నట్టు తెలుస్తున్నది.

ఇద్దరు స్మగ్లర్ కోసం కలకత్తాలో గాలింపు

కలకత్తా, అక్టోబర్ 7— దేశంలో పెద్దకమ్యూనిస్టు పార్టీ సెక్రటేరియెట్ సభ్యుడు శ్రీ ఎన్. కె. కృష్ణన్ నిన్న ఇక్కడ సోవియెట్ కమ్యూనిస్టు పార్టీ పొలిట్‌బ్యూరో ప్రత్యామ్నాయ సభ్యుడు. దాని కార్యదర్శులలో ఒకరైన శ్రీ బోరిస్ పనోమరెవ్‌తో చర్చలు జరిపారు

ఇథియోపియా సైనిక వర్గాల మధ్య సంఘర్షణ

అడిస్‌అబాబా, అక్టోబర్ 8— ఇథియోపియాలో అధికారంలోవున్న తాయుధ బలాలలోని భిన్నవర్గాల మధ్య మొన్న ఆర్మీ బ్యారక్స్ వద్ద సంఘర్షణ జరగగా పెక్కుమంది సైనికులు విహతులైనట్టు విశ్వసనీయవర్గాలు తెల్పుతున్నాయి

బ్రిటిష్ ఎన్నికల ప్రచారం ముగింపు

లండన్, అక్టోబర్ 8— నిన్నటితో బ్రిటన్‌లో ఎన్నికల ప్రచారం పరాకాష్ఠను పొందింది. జాతీయ విపత్కర పరిస్థితిని నివారించడానికి అభివృద్ధి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలన్న టోరీ విజ్ఞప్తిని లేబర్ ప్రధాని శ్రీ హెరాల్డ్ విల్సన్ నిరాకరించారు

ఆస్ట్రేలియాపై ఆరోపణకు మాజీ ప్రధాని బండన

కాన్‌బెర్రా, అక్టోబర్ 8— చిలీలో కిరిశేపుడైన ప్రెసిడెంట్ సాల్వాడార్ అలెండీ ప్రభుత్వాన్ని కూల్చడానికి అమెరికన్ గూఢచారి సంస్థతో తన లిబరల్ ప్రభుత్వం సహకరించినదన్న ఆరోపణను నిన్న మాజీ ఆస్ట్రేలియా ప్రధాని శ్రీ విలియం మెక్‌మహాన్ తీవ్రంగా ఖండించారు.

సంక్షుప్త వార్తలు

అణుశక్తి విధానంపై వాషింగ్టన్-టోక్యో విభేదాలు

టోక్యో, అక్టోబర్ 8— అమెరికా ప్రెసిడెంట్ జెరాల్డ్ ఫోర్డ్ ఇక అరు వారాలలో అధికారపు హోదాలో జపాన్ పర్యటనకు రాకముందే వాషింగ్టన్, టోక్యోల మధ్య అణుశక్తి విధానంపై ఏర్పడిన విభేదాలు వివమధూపాన్ని దాల్చే ప్రమాదం పున్నట్టు ఇక్కడ పరిశీలకులు విశ్వసిస్తున్నారు. అమెరికన్ యుద్ధనౌకలు టోక్యో అనుమతి లేకుండానే జాపాన్ హార్బర్లను వినియోగించినట్టు మాజీ అమెరికన్ అడ్మిరల్ చేసిన ప్రకటనపట్ల నిన్న జాపాన్ పత్రికలు తీవ్ర నిరసన వ్యక్తంచేశాయి.

మాస్కోలో భారతకమ్యూనిస్టు నాయకుని చర్చలు

మాస్కో, అక్టోబర్ 8— ఇండియా కమ్యూనిస్టు పార్టీ సెక్రటేరియెట్ సభ్యుడు శ్రీ ఎన్. కె. కృష్ణన్ నిన్న ఇక్కడ సోవియెట్ కమ్యూనిస్టు పార్టీ పొలిట్‌బ్యూరో ప్రత్యామ్నాయ సభ్యుడు. దాని కార్యదర్శులలో ఒకరైన శ్రీ బోరిస్ పనోమరెవ్‌తో చర్చలు జరిపారు

ఇథియోపియా సైనిక వర్గాల మధ్య సంఘర్షణ

అడిస్‌అబాబా, అక్టోబర్ 8— ఇథియోపియాలో అధికారంలోవున్న తాయుధ బలాలలోని భిన్నవర్గాల మధ్య మొన్న ఆర్మీ బ్యారక్స్ వద్ద సంఘర్షణ జరగగా పెక్కుమంది సైనికులు విహతులైనట్టు విశ్వసనీయవర్గాలు తెల్పుతున్నాయి

బ్రిటిష్ ఎన్నికల ప్రచారం ముగింపు

లండన్, అక్టోబర్ 8— నిన్నటితో బ్రిటన్‌లో ఎన్నికల ప్రచారం పరాకాష్ఠను పొందింది. జాతీయ విపత్కర పరిస్థితిని నివారించడానికి అభివృద్ధి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలన్న టోరీ విజ్ఞప్తిని లేబర్ ప్రధాని శ్రీ హెరాల్డ్ విల్సన్ నిరాకరించారు

ఆస్ట్రేలియాపై ఆరోపణకు మాజీ ప్రధాని బండన

కాన్‌బెర్రా, అక్టోబర్ 8— చిలీలో కిరిశేపుడైన ప్రెసిడెంట్ సాల్వాడార్ అలెండీ ప్రభుత్వాన్ని కూల్చడానికి అమెరికన్ గూఢచారి సంస్థతో తన లిబరల్ ప్రభుత్వం సహకరించినదన్న ఆరోపణను నిన్న మాజీ ఆస్ట్రేలియా ప్రధాని శ్రీ విలియం మెక్‌మహాన్ తీవ్రంగా ఖండించారు.

విజయవాడలో ఎ.సి.టి.ఓ అరెస్టు

లంచం ఆరోపణపై

విజయవాడ, అక్టోబర్ 7— వ్యాపారపు లెక్కలు తనిఖీచేయడం పూర్తిచేసినందుకు ఒకని నుంచి 60 రూపాయలు లంచం తీసుకున్నాడన్న ఆరోపణపై ఒకఅసిస్టెంట్ కమర్షియల్ టాక్సు ఆఫీసర్‌ను ఇక్కడ అవినీతి నిరోధక శాఖ అధికారులు అరెస్టు చేశారు. అవినీతి నిరోధక శాఖ అధికారులు ముందుగా వలపన్ని అతడిని పట్టుకున్నారు.

ఆ అధికారి ఇంటిని సోదా చేయగా 52 వేల రూపాయలు ఫిక్సెడ్ డిపాజిట్లలో ఉంచిన పత్రాలను కూడా వారు స్వాధీనం చేసుకున్నారు.

అతనిపై కేసు రిజిష్టరుచేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

ఆ ఆఫీసరును అరెస్టుచేసి, జామీనుపై విడుదల చేశారు.

ప్రజానాట్యమండలి నాటకోత్సవాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, అక్టోబరు 7— ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి సాంస్కృతిక ఉత్సవాలు ఈ రోజు సాయంత్రం విజయవాడ రైల్వే ఇన్‌స్టిట్యూట్ హాలులో ప్రారంభమైనాయి.

అహ్వాన సంఘాధ్యక్షులు, పార్లమెంటు సభ్యుడు శ్రీ కాట్రగడ్డ శ్రీనివాసరావు స్వాగతంచెబుతూ దేశంలో సోషలిస్టు వ్యవస్థాపనకు సాంస్కృతిక రంగం దోహదం అవసరమని అందుకు ప్రజా నాట్యమండలి పునరుద్ధరణ అవశ్యకమని అన్నారు. వామపక్షశక్తులు అన్నీ ఈకృషికి దోహదంచేయడంలో ఏకం కావాలని ఆయన కోరారు.

సభకు అధ్యక్షతవహించిన సినీ సంగీత దర్శకులు శ్రీ టి. చలపతిరావు మాట్లాడుతూ, ప్రజా నాట్యమండలిని నాటక సాంస్కృతిక ఉద్యమంగా వర్ణించారు. ప్రజలు తమకు నచ్చే కళా రూపాలను తప్పక ఆదరిస్తారని ఆయన అభిప్రాయపడ్డారు.

ఉత్సవ ప్రారంభకులుగా సినీదర్శకులు శ్రీ టి. ప్రకాశరావు ప్రసంగిస్తూ, డాక్టర్ రాజారావు, శ్రీకాపిధర్మారావువంటి కళాకారులు, కళాస్థిష్టల ఆశయాల సాధనకు కృషిచేయవలసిందని యువ కళాకారులకు విజ్ఞప్తిచేశారు.

సినీ నిర్మాత శ్రీ దాసరి నారాయణరావు ఉపన్యసిస్తూ రంగస్థల నటులు, ప్రముఖ సినీ నటులను అనుకరించడం తగదని చెప్పారు. వర్తమానసినీ నటుడు శ్రీ ఎమ్. రంగారావు కూడా ప్రసంగించారు.

రచయిత శ్రీ బాల్లిముంత శివరామకృష్ణ తమ ప్రసంగంలో, సాంస్కృతిక ప్రదర్శనల వలన సమస్యలు పరిష్కారం కాకపోయినా అవి ప్రజలలో చైతన్యం కలిగింపగలవని, అంటువలన ప్రస్తుత జీవన విధానాన్ని మార్చగలమనేభావం ప్రజలలో కలిగించటం ప్రజానాట్యమండలి కళాకారుల బాధ్యతఅని అన్నారు.

ఆహ్వాన సంఘం తరపున అర్జా సింగ్ సెక్రటరీ శ్రీ కొల్లి నాగేశ్వరరావు వందన సమర్పణచేశారు.

అనంతరం "పిల్లిపట్టి", "సంఘానికి సందేశం" నాటకాలు, "సమరానికి కంఠారావం", "దీనటితోచెలిమి" నాటికలు ప్రదర్శించారు.

1978లో కేరళలో స్యూస్‌ప్రింట్ ఫ్యాక్టరీ ఉత్పత్తి ప్రారంభం

న్యూఢిల్లీ, అక్టోబరు 7— కేరళ స్యూస్ ప్రింట్ ఫ్యాక్టరీ ఉత్పత్తి 1978 సంవత్సరారంభంలో ప్రారంభమౌతుంది.

ఈ ఫ్యాక్టరీకి అవసరమైన మడిసరుకు ఇతర యంత్రాల సరఫరా విషయమై కేరళ ప్రభుత్వానికి, హిందూస్థాన్ పేపర్ కార్పొరేషన్‌కు మధ్య ఒప్పందం జరిగింది.

కుటుంబనియంత్రణ ప్రచార కార్యక్రమాలు

గ్రామీణ ప్రాంతాలకు లగినవిధంగావుండాలని కేంద్ర మంత్రి శ్రీ గుడ్రాల్ వివరణ

న్యూఢిల్లీ, అక్టోబరు 7— కుటుంబ నియంత్రణ ప్రచార కార్యక్రమాలను పట్టణాలలో గాక, గ్రామీణ ప్రాంతాలలో నివసించే లక్షలాది ప్రజలకు ఉపయోగపడే విధంగా ప్రచార పద్ధతులు వుండాలని కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి శ్రీ ఐ. కె. గుజ్రాల్ నేడు జాతీయ కళలలో పాల్గొనే వారిని కోరారు.

కుటుంబనియంత్రణ ప్రచార కార్యక్రమాలలో సమగ్ర జాతీయ కళలపై నేడు రోజులపాటు జరిగే గోష్ఠికి, వర్క్‌షాపుకు ప్రారంభోత్సవం చేస్తూ శ్రీ గుజ్రాల్ ఈ విషయం చెప్పారు

ప్రజల వైద్యశాఖ సంస్థకింద ఏర్పాటు చేసిన ఈ గోష్ఠికి బాడీ అమెరికా అమ్రికా, ఆస్ట్రేలియా, ఇజ్రాయిల్ లాంటి దేశాలకు చెందిన 27 దేశాల ప్రతినిధులు హాజరయ్యారు

గోష్ఠికి అధ్యక్షత వహించిన కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ కరణ్‌సింగ్, కుటుంబ నియంత్రణ కార్యక్రమాలను గ్రామీణ ప్రాంతాలకు తీసుకువెళ్ళలేకపోటన్నామని, ఎట్టకేలకు ఈ కార్యక్రమాలు ఉద్దేశించి వుంటున్నాయని చెప్పారు

కర్ణాటక అసెంబ్లీ ఉపఎన్నికలలో సంస్థాకాంగ్రెసు గెలుపు

బెంగుళూరు, అక్టోబర్ 7— కర్ణాటక అసెంబ్లీకి అర్సికెరె నియోజకవర్గంలో జరిగిన ఉప ఎన్నికలలో సంస్థా కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ సంజీవ గెలుపొందారు. ఆయన తన సమీప కాంగ్రెసు అభ్యర్థి శ్రీ జి.ఎస్. బసవరాజ్‌ను దాదాపు మూడువేల ఓట్లతో ఓడించారు.

ఫక్తూన్, బెలూచీ సమస్యలకు చర్చలద్వారా పరిష్కారం

జనరల్ అసెంబ్లీలో కాబూల్ పునరుద్ఘాటన

న్యూయార్క్, అక్టోబర్ 8— పాకిస్తాన్ అఫ్ఘనిస్తాన్ దేశాల మధ్యవున్న ఒకే ఒక్క రాజకీయసమస్యకు శాంతియుత పరిష్కారాన్ని సాధించేందుకు ఫక్తూన్, బలూచీల విషయంలో వరతులు లేకుండా సంప్రతింపులు జరపాలని అఫ్ఘనిస్తాన్ తిరిగి పాకిస్తాన్‌కు విజ్ఞప్తి చేసింది.

ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో అఫ్ఘనిస్తాన్ డిప్యూటీ విదేశాంగ మంత్రి వహీద్ అబ్దుల్లా తన ప్రభుత్వం తరఫున ఒక ప్రకటన చేస్తూ, ఫక్తూన్, బలూచీ ప్రజల మనోగతాభిప్రాయాలకు అనుగుణంగా ఈ సమస్యను పరిష్కరించడం మంచిదని తన దేశం ఉద్దేశిస్తున్నదని అన్నారు.

సమాధానపరిచే ధోరణిలో చేసిన ఒక ప్రసంగంలో అబ్దుల్లా ఇలా అన్నారు.

"మానవ హక్కులను కోరేవారిపై బల ప్రయోగం జరపడం, వారిని అణచివేయడం, నిర్బంధించడంవల్ల నిరాశావాదం, నిరయ మాత్రమే ప్రబలుతాయని అఫ్ఘనిస్తాన్ గట్టిగా నమ్ముతున్నది.

అంతేకాకుండా, అటువంటి చర్యలవల్ల మేము ఎంతో ఆపేక్షించే శాంతి భద్రతలకు ఆ ప్రాంతంలో భంగం వాటిల్లుతుంది."

ఇరుగు పొరుగు దేశాలతో తమ దేశం స్నేహ సంబంధాలను కలిగివున్నదని ఆయన పేర్కొన్నారు. సోవియెట్ యూనియన్‌తో తమ దేశానికి చెక్కుచెదరని స్నేహ సంబంధాలు వున్నాయని, ఇరాన్‌తో సోదర సంబంధాలు వున్నాయని, చైనాతో కూడా స్నేహ సంబంధాలను కొనసాగించాలని తాము కోరుతున్నామని ఆయన చెప్పారు

మధ్యప్రాచ్యంలో అణ్వస్త్ర రహిత మండలం ఏర్పరచాలన్న ఇరాన్ ప్రతిపాదనను అబ్దుల్లా సమర్థించారు

దక్షిణాసియాలో అణ్వస్త్ర రహిత మండలం ఏర్పరచాలన్న పాకిస్తాన్ ప్రతిపాదనను అబ్దుల్లా సమర్థించారు

అయితే ఈ విషయంలో కమిటీ చొరవ్ రాజీ సూత్రాలను కట్టుబడి వుండాలని భారతదేశం కోరింది.

ఇండియా అణుపరీక్షపై పాకిస్తాన్ భయసందేహాలు

సమితి ప్రత్యేక సంఘం నివేదికలో ప్రస్తావన

న్యూయార్క్, అక్టోబర్ 8— మే 18వ తేదీన భారతదేశం జరిపిన అణ్వస్త్ర పరీక్షవల్ల ఆ మొత్తం ప్రాంతంలో శాంతి, సుస్థిరతలకు భంగం వాటిల్లుతుందన్న పాకిస్తాన్, చైనా అభిప్రాయాలను అటువంటివి మాత్రం జరగదని భావించిన ఇండియా అభిప్రాయాలను హిందూమహాసముద్రం వ్యవహారాలపై 15 దేశాలతో కూడిన అడ్‌హాక్ కమిటీ రికార్డు చేసి, తన నివేదికలో అణ్వస్త్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీకి పంపుతుంది

హిందూ మహాసముద్రంలో అగ్రరాజ్యాల పరోక్షానికి సంబంధించినంతవరకే తమ ప్రధాన కార్యక్రమం కాగా, దానిని మెజారిటీ పట్టించే 'ఐదుటి అంశాలను' జాతీయరాజకీయ కమిటీ అభిప్రాయపడుటం జరగా, కమిటీ రిపోర్టులో అన్ని అభిప్రాయాలను కాపు పుండిపోవాలని రెండు సహవేశాలలోను పాకిస్తాన్ జగడమాడింది.

ఈ అంశంపై పాకిస్తాన్ అభిప్రాయాలు చేకరించడం జరిగిన ఎక్కిలో అన్ని అభిప్రాయాలను కూడా నివేదికలో చోటు పుండాలని భారతదేశం కోరింది.

అయితే ఈ విషయంలో కమిటీ చొరవ్ రాజీ సూత్రాలను కట్టుబడి వుండడానికి ఇండియాతోసహా కమిటీలోని సభ్య దేశాలు అన్ని సిద్ధం అయినప్పటికీ, భారత దేశం అణుపరీక్ష తన భయసందేహాలను నివేదికలో చేర్చాలని పాకిస్తాన్ పంకుపట్టుపట్టింది.

అన రాజీ సూత్రాలను భారతదేశం అంగీకారం పొందిన కమిటీ చెయిర్మన్ పలు పర్యాయాలు విజ్ఞప్తి చేసినప్పటికీ తన వైఖరి విడనాడడానికి పాకిస్తాన్ వొప్పుకోలేదు.

మెజారిటీ సభ్యుల అభిప్రాయాలతో పాకిస్తాన్ అంగీకరించడానికి నిర్ద్వంద్వరహితంగా భారత్. పాకిస్తాన్ దేశాల అభిప్రాయాలను ఈ నివేదికలో చొప్పించడం జరిగింది.

సిమ్లా ఒప్పందం పరిధిలో వివాదాల పరిష్కారం

శ్రీ స్వర్ణ సింగ్ పునరుద్ఘాటన

అమృతసర్, అక్టోబర్ 7— ఇండియాలో అనేక గల వివాదాలను, ఏవైదాలను సిమ్లా ఒప్పందం పరిధిలో పరిష్కారం చేయరానందు తప్ప పాకిస్తాన్‌ను ప్రత్యామ్నాయమార్గం లేదని విదేశాంగ మంత్రి శ్రీ స్వర్ణసింగ్ పునరుద్ఘాటించారు.

అవి వివాదాలను సంప్రతింపుల ద్వారా పరిష్కరించుకొనడం, రెండు దేశాల ప్రజల సంక్షేమానికి శాంతి నెలకొల్పడం ఈ దేశాలకు శ్రేయస్కరమని ఆయన అన్నారు.

జిల్లా కాంగ్రెసు కమిటీ ఇక్కడికి 40 కి.మీ. దూరంలో ఖుమార్‌సాహెబ్ వద్ద ఏర్పాటుచేసిన రాజకీయ సభలో ప్రసంగిస్తూ ఆయన పైవిధంగా అన్నారు.

మీరాన సర్దేశలను పునర్జీవింపజేసేందుకు ఇండియా, పాకిస్తాన్ ప్రతినిధులు త్వరలో ఎదురేశారు కాగలరని ఆయన అన్నారు.

రామానుజులురెడ్డి మృతి

తిరుపతి, అక్టోబర్ 8— ప్రముఖ కవి, పండితుడు రాష్ట్రపతి బహుమతి రామానుజులురెడ్డి నేడిక్కడ మరణించారు.

పాట్నాలో కొన్నిచోట్ల తిరిగి కర్ఫ్యూ

పాట్నా, అక్టోబరు 7— ఒక పెట్రోల్ ట్యాంకర్ ప్రేలుడు సంభవించిన ఫలితంగా నేటి సాయంత్రం నాల్గుగంటలకు తిరిగి కర్ఫ్యూ విధించారు.

ఈ ప్రేలుడు ప్రమాదవశాత్తు జరిగిందని అధికార వర్గాలవారు చెప్పారు. శ్రీ జయప్రకాశ్ నివసిస్తున్న ప్రాంతంలో కూడా కర్ఫ్యూ విధించారు

శ్రీ జయప్రకాశ్‌కు ఏడుగురు కాంగ్రెసు ఎం. పి. ల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, అక్టోబర్ 7— దేశం ఈనాడు క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటున్నదని, అందువల్ల ఎవేరితో వ్యవహరించాలని ఏడుగురు కాంగ్రెసు ఎం. పి. లు నేడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్‌కు విజ్ఞప్తి చేశారు. వీరందరూ పూర్వపు పోషిస్టు పోరానికి చెందిన సభ్యులు.

వారు సంయుక్త ప్రకటనలో ఇలా పేర్కొన్నారు:

"ప్రధానిపై విసర్లు విసరడంవల్ల అమెకు దుర్దేశాలు అంటగట్టడం వల్ల అవినీతి నిర్మూలన జరగదు. ధరలు లగ్గబోవు. శ్రీ జయప్రకాశ్ వారం రోజులపాటు రాజకీయాల నుంచి విరమించి హిమాలయాలలో తపస్సు చేసుకొంటే కొంత ఫలితం కలగవచ్చు.

"బీహార్‌లో శ్రీ జయప్రకాశ్ ఉద్యమం విఫలం కాక తప్పదు. ఎందువల్లనంటే ప్రజలలో అధిక సంఖ్యాకులు పాల్గొనడం లేదు"

ఈ ప్రకటనపై ఈ క్రిందివారు సంతకాలు చేశారు. శ్రీయుతులు హెచ్. డి. మాలవీయా, సర్దార్ ఎల్. కపూర్, ఆర్. కె. సిన్హా, కె. పి. ఉన్నికృష్ణన్, వాయిలార్ రవి, కె. ఎస్. మిశ్రా.

జర్నలిస్టుల మృతిపట్ల విరసం సంతాపం

హైదరాబాద్, అక్టోబరు 8— విప్లవ రచయితల సంఘం నగర శాఖ నిన్న ఇక్కడ సమావేశమై నక్సలైట్ వర్గ రాజకీయ పత్రికలలో పనిచేసిన ఇద్దరు జర్నలిస్టులకు తదితరుల మృతికి సంతాప ప్రకటించింది.

ఈ దారుణ సంఘటనను పూర్తి బాధ్యత రాజ్యే అవికారులదేనని తీర్మానం పేర్కొన్నది.

డేవిస్‌కప్ ఫైనల్స్: భారత నిర్ణయం బాగోగులు

అర్హతకాలానికి పైగా "డేవిస్ కప్పు" ఇంటర్ జోన్ జోన్‌లో వాల్గొంటున్న మన దేశం రెండవసారి ఫైనల్సు ఆడే అవకాశాన్ని దక్షిణాఫ్రికాలో అడవలసి రావడం వల్ల పదులకొద్దిసేపు పొరపాటు ఏమో అని అనిపించ్రాదుం కొందరిలో వున్నది. ఎంతోకాలం ఎంతో పని వున్న అవకాశం పదులకొద్దిసేపు రాకపోయినట్టు కలిగింపడం [illegible] జరుగు. మొట్టమొదటిసారిగా మన జట్టు కృష్ణన్, ప్రేమజిత్ లాల్, జయదీప్ ముఖర్జీ 1966 లో మెల్బోర్న్‌లో ఆస్ట్రేలియా చేతి అదిగాళ్ల పేమర్‌నస్, స్టోల్, ఫ్యాన్‌పోల్, రోచలతో ఆడి 1-4 స్కో

ఆర్థిక, వాణిజ్య రంగాలలో ఇండో-అమెరికన్ సహకారం

భారత రాయభారి శ్రీ కౌల్ ప్రకటన

బొంబాయి అక్టోబర్ 7—అమెరికా విదేశాంగ మంత్రి డాక్టర్ కిసింజర్ ఇండియా పర్యటన సందర్భంలో వాణిజ్య ఆర్థిక సాంస్కృతిక విద్యా శాస్త్రీయ రంగాలలో రెండు దేశాలు సహకరించుకొనే దానిపై జాయింట్ కమిషన్ ఏర్పాటు చేయనున్నట్టు అమెరికాలోని ఇండియా రాయబారి శ్రీ టి ఎన్ కౌల్ న్యూఢిల్లీ వెళ్లడించారు.

డాక్టర్ కిసింజర్ పర్యటన సందర్భంలో భారత ప్రభుత్వంలో సంప్రతింపులకు ఇక్కడకు వచ్చిన శ్రీ కౌల్ ఇండో-అమెరికన్ వాణిజ్యపరంగా సమావేశంలో మాట్లాడుతూ జాయింట్ కమిషన్ క్రింద వాణిజ్య ఆర్థికవిషయాల పరిశీలనకు ఒక సబ్ కమిషన్ ఏర్పడగలదని తెలియజేశారు.

ఇది ప్రభుత్వాల స్థాయిలో వుంటుందని, కాగా ఉభయదేశాల వ్యాపారులతో ఒక సంయుక్త సంఘం కూడా నెలకొనగలదని శ్రీ కౌల్ చెప్పారు. ఈ సంఘం ఉన్నత శ్రేణి వ్యాపారులు రెండు దేశాలు పంచుకోవడానికి తోడ్పడగలదని కూడా శ్రీ కౌల్ చెప్పారు.

అఖిల భారత మ్యాజిక్ పోటీలు

లయన్స్‌క్లబ్బు ఆధ్వర్యాన పాలకొల్లులో నిర్వహణ

(“ఆంధ్రజ్యోతి” విలేకరి)

పాలకొల్లు, అక్టోబరు 8— పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు లయన్స్‌క్లబ్బు ఆధ్వర్యాన అఖిల భారత మ్యాజిక్ పోటీలను ఇటీవల నాలుగు రోజులపాటు సానికదేవుని సినిమాహాల్‌లో నిర్వహించారు. పోటీలలో ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, కర్ణాటక రాష్ట్రాల ప్రఖ్యాత మేజిషియన్లు పాల్గొన్నారు.

అఖిల భారత స్థాయిలో జరిగిన ఈ పోటీలు దేశంలో ఇదే ప్రథమం. ఈ కళకు ప్రోత్సాహం ఇచ్చిన లయన్స్ క్లబ్బు వారిని పార్లమెంటు ఇంద్ర జాలికులు ప్రశంసించారు.

ప్రదర్శనలో లంబ్రప్రదేశ్‌కు చెందిన శ్రీ బిందార్‌రావుకు ప్రథమ బహుమతి, తమిళనాడుకు చెందిన శ్రీ గ్రేట్ అప్పాదొరైకు ద్వితీయ బహుమతి కేరళకు చెందిన శ్రీ ఆర్. కె. మలయాళీకు తృతీయ బహుమతి, శ్రీ ఎస్. కృష్ణశాస్త్రికి కన్సోలేషన్ బహుమతి లభించాయి.

నరసాపురం తాలూకా సబ్‌కలెక్టరు శ్రీ యాకూబ్ బహుమతి ప్రదానం చేశారు.

ప్రముఖ కళాకారులు డాక్టరు ఎ. పి. రంగారావు లయన్స్ క్లబ్ తరపున సన్మానించారు.

దీని ద్వారా వచ్చిన ఆదాయాన్ని కమ్యూనిటీహాల్ నిర్మాణానికి ఉపయోగిస్తారు.

కర్నూలుజిల్లాలోని ప్రతి గ్రామానికి చౌక డిపో

ఏర్పాటు చేస్తున్నట్టు కలెక్టర్ ప్రకటన

(“ఆంధ్రజ్యోతి” విలేకరి)

కర్నూలు, అక్టోబర్ 8— నిత్యావసర వస్తువుల కొరత, ధరలు పెరిగిపోతున్న పరిస్థితిని ఎదుర్కొనేందుకు అక్టోబరు, నవంబరు మాసాలలో గ్రామీణ కర్నూలు జిల్లా కలెక్టరు శ్రీ కె. కోసలరాం ఇటీవల ఒక పత్రికా గోష్ఠిలో వివరించారు.

రాష్ట్ర ప్రభుత్వం కేటాయించినదానికి అదనంగా, జిల్లాలో సేకరణకు ఏర్పాట్లు చేస్తున్నట్టు ఆయన చెప్పారు. కర్నూలు, ఎమ్మిగనూరు, ఆదోని, నంద్యాల తాలూకా కేంద్రాలలో నిత్యావసర వస్తువుల ఎంపికి చేసిన ఏర్పాట్లను వివరించారు.

కిలో, రెండు కిలోల చక్కెర కార్డులపై 20 కిలోల బియ్యం చౌక డిపోల నుంచి పొందవచ్చు. ముతక బియ్యం కిలో 1-45 పైసలకు ఎక్కువ కాకుండాను, సన్నబియ్యం 1-60 పైసలకు ఎక్కువ కాకుండాను లభిస్తాయి. ఏ బోకు దుకాణం నుంచైనా కార్డుమీద నాలుగు కిలోల కంది పప్పు, కిలో 3-80 చొప్పున తీసుకోవచ్చు.

మూడు, నాలుగు, ఐదు కిలోల చక్కెర కార్డులవారికి కూడా 20 కిలోల బియ్యం ఇస్తారు. బియ్యం రెండువర్గాలవారికి రెండు దఫాలుగా ఎదేని కిలోల చొప్పున యిస్తారు.

హోటళ్ళలో ప్లేటుభోజనంపెట్టే ఏర్పాటు వుంటుందనీ, పెరుగుతో సహా ఇందుకు 1-60 పైసలు ధర వుంటుందని కలెక్టరు చెప్పారు.

తాలూకా కేంద్రాలలో అన్ని రకాల పంచదార కార్డులవారికి 15 కిలోల బియ్యం ఇవ్వడం జరుగుతుంది. ప్రతి పంచాయతీలోను చౌక డిపో ఏర్పాటుచేయడం జరుగుతుంది. బలహీనవర్గాలకు చౌకడిపోల పంపిణీ చేపలేగా, తాత్కాలిక కేటాయింపును పెంచుతున్నట్టు ఆయన తెలియజేశారు.

వర్తకులతో చర్చలు

అంతకుముందు కలెక్టరు జిల్లాలోని టోకు వర్తకులు, మిల్లర్లతో చర్చలు జరిపి, వారి సహకారాన్ని కోరారు కనీసం వెయ్యి టన్నుల బియ్యం బఫర్ నిల్వల ఏర్పాటుకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

మొత్తం జిల్లాలో వర్షాలు

మొత్తం జిల్లాలో వర్షాలు బాగా ఎక్కువయని కలెక్టరు చెప్పారు. చిన్న, పెద్ద పంట చెరువులకు నీరు చేరిందని ఆయనచెప్పారు. కర్నూలు తాలూకా లోని కొన్ని ప్రాంతాలలో వర్షపాతం తక్కువగా వున్నట్టు వార్తలు వచ్చాయని ఆయన అన్నారు.

బస్సు ప్రమాదంలో బాలిక మృతి

కర్నూలు సమీప గ్రామంలో దుర్ఘటన: నలుగురికి గాయాలు

కర్నూలు, అక్టోబరు 8— ఇక్కడకు ఎనిమిది కిలోమీటర్ల దూరంలోగల గార్లేపురంలో నిన్న జరిగిన బస్ ప్రమాదంలో ఆరు సంవత్సరాల బాలిక అక్కడికక్కడే చనిపోగా, బస్‌లో ప్రయాణం చేస్తున్న నలుగురికి గాయాలు తగిలాయి. గాయాలు తగిలిన వారిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు. వారిలో 15 ఏళ్ళ వయస్సుగల బాలిక పరిస్థితి తీవ్రంగావుంది.

ప్రయాణీకుల బస్ ఆయిల్‌టాంకర్ పక్కనుంచి దూసుకుపోతుండగా, టాంకర్‌కు వుండే ఇనుప హుక్కులు బస్ బాడీని చీల్చుకుపోయి ఒక బాలిక మరణించిందని, నలుగురికి గాయాలు తగిలాయని తెలుస్తున్నది.

ఆదేబస్‌లో ప్రయాణం చేస్తున్న నందికొట్కూరుకు చెందిన ఒక కానిస్టేబుల్ కుడిచేయి నాలుగు వేళ్ళు తెగిపోయాయి.

బస్, లారీ డ్రైవర్లను కస్టడీలోకి తీసుకున్నారు.

బెల్లంపల్లివద్ద జీపు ప్రమాదం: ఒకని మృతి

(“ఆంధ్రజ్యోతి” విలేకరి)

హైదరాబాద్, అక్టోబర్ 8— ఇటీవల అదిలాబాదు జిల్లా బెల్లంపల్లి సమీపాన జరిగిన ఒక ఘోరమైన రోడ్డు ప్రమాదంలో మంచిర్యాల కోపరేటివ్ సొసైటి చైర్మన్ శ్రీ కె. వి. రమణయ్య, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు వారిని చికిత్స నిమిత్తం గత రాత్రి ఇక్కడి ఉస్మానియా ఆసుపత్రిలో చేర్చారు.

ఈ నెల రెండవ తేదీన అదిలాబాదు జిల్లాలో పర్యటిస్తున్న రాష్ట్ర రెవిన్యూ మంత్రి శ్రీ పి. నరసారెడ్డి వెంట జీపులో శ్రీ రమణయ్య తదితరులు వెడుతున్నారు. వారు ప్రయాణిస్తున్న జీపు రోడ్డుపైవున్న ఒక రాయిని ఢీకొని నాలుగు ఎల్టీలుకొట్టి కొంతదూరంలో పడిపోయింది.

ఆ జీపులోవున్న కాంగ్రెస్ కార్యకర్త శ్రీ కొమరయ్య అక్కడికక్కడే మృతి చెందారు. శ్రీ రమణయ్య రెండు చీలమండలు చితికిపోయాయి శ్రీ వెంకటరమణయ్య అనే మరో కాంగ్రెస్ కార్యకర్తకు కూడా గాయాలు తగిలాయి. శ్రీ దాలప్ప, మరి కొందరు స్వల్పగాయాలతో తప్పుకాగా, వారిని చికిత్స నిమిత్తం ఆదిలాబాద్ జిల్లా హెడ్‌క్వార్టర్స్ ఆసుపత్రిలో చేర్చి చికిత్స చేస్తున్నారు జీప్ డ్రైవరు శ్రీకొండయ్య పరిస్థితి అందోళనకరంగావున్నదని, అతనికి ఇంకా స్పృహ రాలేదని తెలుస్తున్నది.

అదేరోజున ఆదిలాబాద్ జిల్లాలో మరో రెండు ఈ మాదిరి సంఘటనలు జరిగినట్టు వార్తలు అందాయి. అయితే వాటి వివరాలు ఇంకా తెలియలేదు.

శ్రీ రమణయ్య ఇటీవల శ్రీశైలం దేవస్థానం ట్రస్టీబోర్డు సభ్యుడుగా నియమితులయ్యారు.

శ్రీకాళహస్తి లాడ్జిలో స్త్రీ మృతి

(“ఆంధ్రజ్యోతి” విలేకరి)

శ్రీకాళహస్తి, అక్టోబరు 8— మొన్న తిరుపతి తాలూకా సడిగిల్లకు చెందిన జి రాజేంద్ర అనే 25 సంవత్సరాల యువకుడు చంద్రమ్మ అనే 32 సంవత్సరాల స్త్రీతోకలిసి ఇక్కడకు వచ్చి ఒక లాడ్జిలో బసచేశారు

అతను చంద్రమ్మకు ఎక్కువ మోతాదులో నిద్రమాత్రలు ఇచ్చాడని, అపస్మారస్థుడవుతున్న నగలు, రు. 350 లను అపహరించుకొని పోయాడని తెలియవచ్చినది

లాడ్జి మేనేజరు వెంటనే ఆమె స్పృహ తప్పి పడివుండడం చూసి, అనుపత్రిలో చేర్చి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ముద్దాయిని పట్టుకొనడంలో లాడ్జి అధికారులు సహకరించారు

ఆమె ప్రభుత్వ ఆసుపత్రిలో మరణించినది.

పోలీసులు ఆ యువకుని అరెస్టుచేశారు పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ బి. కార్తి. సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ కె సత్యనారాయణ దర్యాప్తు చేస్తున్నారు

శవం వెలికితీత

శ్రీకాళహస్తి, అక్టోబరు 8— టి. రామనాథం అనే 30 సంవత్సరాల వయస్సుగల లారీ డ్రైవరును పరోధులు కొందరు కొట్టి చంపివేసి, శవాన్ని ఊరందూరు రైల్వే గేటువద్ద పారవేశారు తమని చేతులు రెండు తెగివున్నాయంట. రైల్వే పోలీసువారు శవ ఎవరయితే జరిపి తల్లిదండ్రులకు అప్పగించారు వారు స్వగ్రామంలో పూడ్చారు.

తరువాత అతని హత్యను శంకించి, కొందరు మొన్న ఇక్కడకు వచ్చిన కలెక్టరుకు ఫిర్యాదు చేశారు. కలెక్టరు డి ఎస్. పితో చెప్పారు డి. ఎస్. పి. తాలూకా మెజిస్ట్రేటు శ్రీ శ్రీనివాసులు నాయుడు పుత్తిచ్చి మేరకు శవాన్ని బయటకు తీయించి మెడికల్ ఆఫీసరు శ్రీ చంద్రశేఖర రెడ్డితో శవపరీక్ష జరిపించారు. ఈ హత్యకు బలమైన కారణం వున్నదని అనుకుంటున్నారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు

అనంతపురంలో హోటల్ రేట్ల తగ్గింపు

(“ఆంధ్రజ్యోతి” విలేకరి)

అనంతపురం, అక్టోబరు 8— ఇటీవల ఎట్టణంలోని విద్యార్థి నాయకులు సర్వశ్రీ కె ఎస్ ఎస్. మూర్తి, అంజనేయులు, గోవిందరెడ్డి, పి శ్రీనివాసులు నాయుడు, సాయినాథ్, రియాజుద్దీన్, రంగారెడ్డి, మనోరంజన్ తదితరులు జిల్లా కలెక్టరు శ్రీ టి బాలకృష్ణన్ వద్దకు రాయదుర్గం వెళ్ళి హోటళ్ళలో ఎదార్థాల రేట్లను తగ్గించేట్టు చూడవలసిందిగా కోరారు. వెంటనే జిల్లా కలెక్టరు హోటల్ యజమానులను పిలిపించి సంప్రదించి ఈ కింది విధంగా రేట్లను తగ్గించారు.

ఫ్లేట్ లోజనం రు 1-75 నుంచి రూ 1-50 లకు టోపె 50 నుంచి 40 పైసలకు. ఉప్మా 45 నుంచి 30. పూరి 50 నుంచి 40 బు. టీ - కాఫీలు 30 పైసల నుంచి 25 పైసలకు

ఈ చర్యలు విద్యార్థులకు మాత్రమేకాక ప్రజలందరికీ వర్తించేట్టు పిర్యాదు అందరు ఐక్యంగా కృషిచేసినందుకు ప్రజలు వారికి అభినందించారు

“దక్షిణ వియత్నాం విప్లవ ప్రభుత్వాన్ని గుర్తించాలి”

కాకినాడ సదస్సులో కేంద్రానికి విజ్ఞప్తి

కాకినాడ, అక్టోబర్ 8— దక్షిణ వియత్నాంలో విప్లవ ప్రభుత్వాన్ని గుర్తించవలసిందని ఆంధ్రప్రదేశ్ శాంతి, సంఘీభావ సంస్థ ఒక తీర్మానంలో భారత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది సంస్థ ఏకత్ర సమావేశం శనివారం నాడు ఇక్కడ ప్రారంభం అయింది

చిలీలో సైనిక ప్రభుత్వం నిర్బంధించిన దేశభక్తులను విడుదలచేయాలని మరొక తీర్మానంలో కోరడం జరిగింది. అరబ్బుల సమస్యకు మద్దతు ప్రకటించింది.

సైప్రస్‌లో మకారియోస్ ప్రభుత్వాన్ని పునరుద్ధరించాలని, డీగోగార్సియాలో అమెరికా అణువర్యలు కట్టిపెట్టాలని కూడా కోరుతూ తీర్మానాలు జేశారు

అరబ్ దేశాల న్యాయసమ్మతమైన సమస్యలకు సహానేశం మద్దతు ప్రకటించింది. ఆక్రమిత ప్రాంతాలను ఇజ్రాయెల్ ఖాళీచేయాలని కోరింది

సైప్రస్‌లో ఎరిణామాలను సమావేశం ఖండించింది. చట్టబద్ధమైన మకారియోస్ ప్రభుత్వాన్ని పునరుద్ధరించాలని సమావేశం కోరింది పోర్చుగీస్ పాలననుంచి మొజాంబిక్, అంగోలా విముక్తం కావడంపట్ల సమావేశం హర్షం వెలిబుచ్చింది.

రష్యన్ వైస్‌కాన్సల్ జి. పి టార్సోలో, పోలెండ్ నుంచి వచ్చిన మజ్వస్కీ ఈ సమావేశానికి హాజరయ్యారు.

రాష్ట్ర వ్యాప్తంగా 200 మంది ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరయ్యారు. సందేశాలు ఎంపిన వారిలో మాజీ రాష్ట్రపతి శ్రీ వి.వి. గిరి, ఏ ఐ సి సి ప్రధాన కార్యదర్శి శ్రీ చంద్రజిత్ యాదవ్, పార్లమెంటు సభ్యుడు శ్రీ హిరేన్ ముఖర్జీ, సి పి. ఐ కార్యదర్శి శ్రీ ఎస్. రాజేశ్వర రెడ్డి వున్నారు.

ఆహ్వానసంఘం అధ్యక్షులు శ్రీ ఎం. ఎస్ సంజీవరావు ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ శాంతి, సంఘీభావ సంస్థకు ఈ కింది కార్యవర్గం ఎన్నికైంది.

అధ్యక్షులు శ్రీ పి నరసారెడ్డి రెవిన్యూ మంత్రి), ప్రధానకార్యదర్శి శ్రీ జి. నాగేశ్వరరావు. కార్యదర్శులు: శ్రీయుతులు పి వి రామయ్య, పి. వి. రమణ, డాక్టరు రుద్రయ్య చౌదరి, ఏ. సంజీవరెడ్డి, కోశాధికారి శ్రీ డి. వి. అప్పారావు. ఉపాధ్యక్షులు: శ్రీ యుతులు భట్టం శ్రీరామమూర్తి, వి. శ్రీకృష్ణ, కె. ఎల్. మహేంద్ర, ఎం. వెంకటరావు, డాక్టర్ కె వెంకటేశ్వర్లు, కె నారాయణ, జి. మల్లారెడ్డి, వి వెంకటేశ్వర్లు, వి వి నరసింహారావు.

ప్రముఖుల విజ్ఞప్తి

(“ఆంధ్రజ్యోతి” విలేకరి)

కాకినాడ, అక్టోబరు 8— ఆంధ్రప్రదేశ్ శాంతి సంఘీభావ సంఘం ఇటీవల మహాసభ ఇటీవల ఇక్కడ స్థానిక సూర్యకళామందిరంలో జరిగాయి ఆహ్వానసంఘం కార్యదర్శి డాక్టర్ శ్రీమతి పి చిరంజీవినీ కుమారి స్వాగతం పలికారు.

మహాసభలకు పార్లమెంటు సభ్యులు, ఆహ్వానసంఘం అధ్యక్షులు శ్రీ మల్లిపూడి శ్రీరామ సంజీవరావు శ్రీ వావిలాలగోపాలకృష్ణయ్య, శ్రీ డి. వి. అప్పారావు, శ్రీ వేమూలపల్లి శ్రీకృష్ణ శ్రీమతి మనోరమ అధ్యక్షవర్గంగా వ్యవహరించారు.

మద్రాసులోని రష్యన్ వైస్-కాన్సల్ శ్రీ తరకోవ్ సందేశాన్నిస్తూ “రెండవ ప్రపంచయుద్ధంలో మొత్తం అయిదుకోట్ల మంది చనిపోయారని. అందులో సోవియట్ రష్యా ప్రజలే రెండుకోట్ల మంది పున్నారని ఇంత మానవనష్టం జరగకుండా చూడవలసిన “కర్తవ్యం పున్నద”ని అన్నారు.

పోలెండు రాయబార కార్యాలయం తరపున శ్రీ మజ్వస్కీ సందేశాన్నిస్తూ రెండవ ప్రపంచయుద్ధంలో లక్షలాది పోలిష్ ప్రజలు మరణించారని, నష్టపడిన భవిలాల నుంచి పునర్నిర్మాణానికి కృషిచేశారని భూసంస్కరణలు, పరిశ్రమల జాతీయకరణకు కొన్ని పద్ధతులను అవలంబించి తమ కాళ్ళమీద తాము నిలచామని సోవియట్ రష్యా, తదితర సోషలిస్టు దేశాలు చేసిన సహాయం వల్ల అన్ని రంగాలలోనూ పురోగతిని సాధించామని పేర్కొన్నారు

అఖిలభారత శాంతి సంఘీభావ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ బిరేన్‌రే మహానవసు ప్రారంభిస్తూ పాతిక సంవత్సరాల నాటి శాంతి ఉద్యమాన్ని ప్రారంభించి నప్పటికీ నేటికి ఎన్నో మార్పులు వచ్చాయని. అనాడు ఉద్రిక్త వాతావరణం వున్నదని ఆనాడు యుద్ధ వాతావరణం ఏర్పడిందని. సామ్రాజ్యవాద యుగం అంతరించి వలస వ్యవస్థ అడిచిపెట్టుపోతూ వివిధ దేశాలు స్వాతంత్ర్యం ప్రకటించుకున్నాయని చెప్పారు.

సమస్యల పరిష్కారానికి అన్ని అభిప్రాయాలు సంధాన శాంతి సమైక్యతతో కృషి చేయవలసిని ఆయన విజ్ఞప్తి చేశారు

ఆంధ్రప్రదేశ్ శాంతి సంఘం ఉపాధ్యక్షులు, కాన మండలి సభ్యులు శ్రీ కె ఎల్ మహేంద్ర తమ సందేశాన్నిస్తూ శాంతి లేకుండా పురోగమనం, పురోగమనం లేకుండా శాంతి సాధ్యంకావని అభిప్రాయపడ్డారు.

రాష్ట్రీయ సంస్కృతసంస్థానం

(కరెస్పాండెన్సు కోర్సుల శాఖ)

1975 సంవత్సరము జనవరి నుండి సంస్కృతములో ఇంటర్మీడియట్ కరస్పాండెన్స్ కోర్సులు మొదలగును.

బోధనా విధానము. హిందీ లేక ఇంగ్లీషు.

అర్హత: హిందీ లేక ఇంగ్లీషులో మంచి పరిచయము.

జీతము. ఇండియాలో నున్న విద్యార్థులకు రూ 25 లు. విదేశములలో నున్న విద్యార్థులకు US 25/- పైకమును క్రాసుచేసిన పోస్టల్ ఆర్డరు ద్వారాగాని, బ్యాంకు డ్రాఫ్టు ద్వారాగాని డైరెక్టరు రాష్ట్రీయ సంస్కృత సంస్థాన్, న్యూఢిల్లీ వారికి చెల్లింపవలెను.

దరఖాస్తు పారములు పొందుటకు సొంత చిరునామా వ్రాసిన 40 పైసల స్టాంపులు అంటించిన కవరును ఏ బోధనా విధానమును కోరుతున్నదీ తెలియజేయుచూ అసిస్టెంటు డైరెక్టరు (సి. సి.) రాష్ట్రీయ సంస్కృత సంస్థాన్, శాస్త్ర భవన్, న్యూఢిల్లీకి పంపవలెను. davp 898(4)/74.

వర్గీకృత ప్రకటనలు

ప్రకటన

ప్రైవేటుగా ఏ. యు. సి. (8 వ తరగతి పాస్టైన నవాబు అర్హులు) బి ఏ., బి.కాం. (ఎస్.ఎస్.సి. తరువాత రెండు ప్రయత్నములలో) పాసుకాండి. ప్రాస్పెక్టసు రు. 1-50 జెమినీ ట్యుటోరియల్స్. ఒంగోలు.

టెండరు నోటీసు

చీరాల మునిసిపాలిటీ

ది. 28-10-1974 సాయంత్రము 4-00 గంటల వరకు ఈ దిగువ నుదహరించిన పనికొరకు సీల్డు టెండర్లు మునిసిపల్ కమిషనరుగారిచేగాని వారిచే అనుమతిపొందిన వారిచేగాని తీసుకొనబడి అదేరోజు సాయంత్రము 4-05 లకు హాజరుకాబడిన రిజిష్టర్డు కాంట్రాక్టర్ల సమక్షమున తెరవబడును. టెండరు షెడ్యూళ్ళు ఖరీదు రు. 25-50 ఇతర వివరములు ఆఫీసు పనిచేయుకాలములో మునిసిపల్ ఇంజనీరుగారి ఆఫీసు నుండి తెలిసికొనవచ్చును

పని పేరు: మునిసిపల్ ట్రావలర్సు బంగాళా కట్టుట. ఎస్టిమేటు మొత్తం రు. 48,800/- లు చెల్లింపవలసిన డిపాజిటు: రు 2415/- లు

చీరాల (సం) పి. బాలకృష్ణారావు,
4-10-74 కమీషనరు.

కోర్టు నోటీసు

In the court of the District Judge Eluru.
O P No 59/74

In the matter of the Lunacy of Sri Polisetti Surya Rao son of late Veeraswami

Pitiitioner: Smt. Polisetti Kantha Nag mani

ఈ సంబంధ పిటిషనను క్రింద తెలిపిన రీతిగా Sections 62, 71 Indian Lunacy Act IV of 1912 క్రింద పిటిషను పెట్టినందున ఇందు విషయమై ఎవరికైనా ఆక్షేపణలున్న పై కోర్టువారి యెదుట ది. 29-10-74 తేదీన ఉదయం 11 గంటలకు హాజరై ఆక్షేపణలు తెల్పుకోవలెను. లేని ఎడల సదరు విషయమై పరోక్షమున తీర్మానము చేయుదురని యిందు మూలముగా తెలియజేయబడినది

(a) To direct inquisition for the purpose of asetraining whether the Pitioners husband Sri Polisetti Surya Rao is of her sunsound mind and capable of managing him self and his affairs

(b) To hold that the said SuryaRao is of uusoundmind and is in-capable of managing his affairs

(c) To appoint the pitioner is the manager of the estate of the lunatic and as the guardian of the person of the lunatic

(d) and to Pass such orders as the Honourable court deemus just and necessary in the circumstances

పుల్లాభొట్ల రోమయాజులు.
బి ఏ బి ఎల్.
అడ్వకేటు.
Ashoknager,
Eluru-2

153 ఎగుమతి సరుకుల రవాణా రేట్లలో రాయితీలు

నవంబరు నుంచి ఉపసంహరణకు రెల్వే బోర్డు సంకల్పం

న్యూఢిల్లీ అక్టోబరు 7— నవంబరు నెల నుంచి ఎగుమతులకు ఉద్దేశించిన సుమారు 153 సరుకుల విషయంలో రవాణా రేట్లలో పోగడ ఇచ్చిన రాయితీలను ఉపసంహరించాలని రైల్వే బోర్డు సంకల్పించింది. ఇందువల్ల సంవత్సరానికి 80 లక్షల రూపాయల ఆదాయం వస్తుంది.

శ్రీ బి ఎం కౌల్ (రవాణా శాఖ కార్యదర్శి) పి టి ఐ. విలేకరితో నేడు మాట్లాడుతూ రవాణా రేట్లలో ఇచ్చిన రాయితీలను ఉపసంహరించే సరుకులలో కాకినాడ మాంగనీసు ఖనిజాలు లేవని తెలియజేశారు

ఎగుమతులు ఎక్కువ చేయడానికి గత కొన్ని సంవత్సరాలుగా అనేక సరుకుల రవాణా రేట్లలో రాయితీలను వాణిజ్య మంత్రిత్వశాఖ ఇచ్చిన సలహాపై రైల్వే బోర్డు ఇచ్చిందని శ్రీ కౌల్ చెప్పారు. 1972-73 లో ఆ విధంగా రాయితీ యిచ్చినది. 53 లక్షల రూపాయల విలువవుంటుందని. ఎగుమతిదారులలో ఎక్కువమంది ఈ అవకాశాన్ని ఉపయోగించుకోలేదని ఆయన చెప్పారు.

సుమారు 153 సరుకులపై రవాణా రేట్లలో రాయితీలను నవంబరు 1 వ తేదీ నుంచి ఉపసంహరించనున్నట్టు వాణిజ్య మంత్రిత్వశాఖ ఇంతకుముందే రైల్వే బోర్డుకు తెలియ చేయడంజరిగిందని శ్రీ కౌల్ చెప్పారు

“బీహార్ బంద్ శాంతియుతంగా జరగలేదు”

ముఖ్యమంత్రి శ్రీ గఫూర్ ప్రకటన

పాట్నా అక్టోబరు 7 — బీహార్‌లో మూడు రోజుల బంద్ శాంతియుతంగా జరిగినదని శ్రీ జయప్రకాశ్ నారాయణ్ చేసిన ప్రకటనను ముఖ్యమంత్రి అబ్దుల్ గఫూర్ ఖండించారు

నిన్న జరిగిన బహిరంగసభలో శ్రీ జయప్రకాశ్ అన్నట్లు చేసిన అరాచకాలపట్ల ఆయన తీవ్ర అభ్యంతరం తెలిపారు.

“ఇందిరా బ్రిగేడ్‌నుంచి నాకు ఎట్టిలేఖ అందలేదు”

ఇందిరాబ్రిగేడ్ నాయకుడు శ్రీ పులే నారాయణ్ తనకు ఎట్టిలేఖ వ్రాయలేదని శ్రీ గఫూర్ చెప్పారు

శ్రీ జయప్రకాశ్ నారాయణ్‌వంటి వ్యక్తి అట్టి ఆరోపణ చేయడం లజ్జాస్కరమని శ్రీ గఫూర్ చెప్పారు.

15 మంది మృతి

బీహార్ బంద్ సందర్భంలో జరిగిన పోలీసు కాల్పులలో మొత్తం 15 మంది మృతిచెందారు రాష్ట్రవ్యాప్తంగా ఒక్కరు మరణించారు

శ్రీ డి. కె. బారువాకు కాంగ్రెసు అధ్యక్ష పదవి?

న్యూఢిల్లీ అక్టోబర్ 7— కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి శ్రీ డి. కె బారువా వచ్చే కాంగ్రెసు అధ్యక్షులుగా ఎన్నిక కావచ్చు

త్వరలో జరిగనున్న కేంద్ర మంత్రివర్గం పునర్వ్యవస్థీకరణలో వారి అధ్యక్షులు డాక్టర్ ఎస్. డి. శర్మ మంత్రిగా నియమితులు కావచ్చు.

అఖిల భారత మ్యాజిక్ పోటీలు

లయన్స్‌క్లబ్బు ఆధ్వర్యాన పాలకొల్లులో నిర్వహణ

(“ఆంధ్రజ్యోతి” విలేకరి)

పాలకొల్లు, అక్టోబరు 8— పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు లయన్స్‌క్లబ్బు ఆధ్వర్యాన అఖిల భారత మ్యాజిక్ పోటీలను ఇటీవల నాలుగు రోజులపాటు సానికదేవునిసినిమాహాల్‌లో నిర్వహించారు. పోటీలలో ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, కర్ణాటక రాష్ట్రాల ప్రఖ్యాత మేజిషియన్లు పాల్గొన్నారు

అఖిల భారత స్థాయిలో జరిగిన ఈ పోటీలు దేశంలో ఇదే ప్రథమం. ఈ కళకు ప్రోత్సాహం ఇచ్చిన లయన్స్ క్లబ్బు వారిని పార్లమెంటు ఇంద్ర జాలికులు ప్రశంసించారు

ప్రదర్శనలో లంబ్రప్రదేశ్‌కు చెందిన శ్రీ బిందార్‌రావుకు ప్రథమ బహుమతి, తమిళనాడుకు చెందిన శ్రీ గ్రేట్ అప్పాదొరైకు ద్వితీయ బహుమతి కేరళకు చెందిన శ్రీ ఆర్. కె. మలయాళీకు తృతీయ బహుమతి, శ్రీ ఎస్. కృష్ణశాస్త్రికి కన్సోలేషన్ బహుమతి లభించాయి.

నరసాపురం తాలూకా సబ్‌కలెక్టరు శ్రీ యాకూబ్ బహుమతి ప్రదానం చేశారు.

ప్రముఖ కళాకారులు డాక్టరు ఎ. పి. రంగారావు లయన్స్ క్లబ్ తరపున సన్మానించారు.

దీని ద్వారా వచ్చిన ఆదాయాన్ని కమ్యూనిటీహాల్ నిర్మాణానికి ఉపయోగిస్తారు.

అమెరికా వైఖరిలో మార్పు

1971 ఇండో-పాకిస్తాన్ యుద్ధకాలంలో అమెరికా పాకిస్తాన్‌పట్ల మొగ్గు చూపినదని. అయితే అది ఇప్పుడు మగిసినదని తనకు అమెరికా ఉన్నతాధికారులు హామీనిచ్చినట్టు శ్రీ కౌల్ చెప్పారు. ఇండియా, అమెరికాల మధ్య సాధారణ సంబంధాలు నెలకొనగలవని కూడా వారు తనకు హామీనిచ్చినట్టు ఆయన చెప్పారు.

పాకిస్తాన్‌కు మారణాయుధాలు సరఫరా చేయరాదన్న అమెరికా విధానంపట్ల శ్రీ కౌల్ హర్షం వెలిబుచ్చారు.

ఏడుకోటి విలువగల పాదరక్షల ఎగుమతి

న్యూఢిల్లీ, అక్టోబర్ 7— ప్రభుత్వ వాణిజ్య సంస్థ ఈ ఏడాది విదేశాలకు ఏడు కోట్ల రూపాయల విలువగల పాదరక్షల ఎగుమతికి ఆర్డర్లు సంపాదించింది.

పోవియెట్ యూనియన్, ఫ్రాన్స్, బెల్జియం, జి.డి.ఆర్., బ్రిటన్‌లో భారతీయ పాదరక్షలకు మంచి గిరాకీ కలదని వాణిజ్య సంస్థ డైరెక్టర్ శ్రీ పి. పేపీ పత్రికల వారితో చెప్పారు.

“ఖమ్మంజిల్లాను దుర్భిక్ష ప్రాంతంగా ప్రకటించాలి”

సంస్థాకాంగ్రెస్ కమిటీ సమావేశం విజ్ఞప్తి

(“ఆంధ్రజ్యోతి” విలేకరి)

కొత్తగూడెం, అక్టోబరు 8— ఖమ్మం జిల్లాను దుర్భిక్ష ప్రాంతంగా ప్రకటించి కిస్తీలనుంచి మినహాయింపు ఇవ్వాలని, ప్రస్తుతంవున్న నోటిఫైడ్ ఏరియా కమిటీని రద్దుచేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ మొన్న రాత్రి ఇక్కడి సమావేశమైన ఖమ్మం జిల్లా సంస్థా కాంగ్రెస్ కమిటీ తీర్మానించింది శ్రీ కె. ఆర్. జైరాజ్ అధ్యక్షత వహించారు

సింగరేణి కాలరీస్ కంపెనీ తన ఉద్యోగాలను అరికట్టాలని బొగ్గు గనుల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని, గనులలో ఉద్యోగాలను స్థానికులకు ప్రాధాన్యత ఇవ్వాలని కూడా కోరుతూ తీర్మానించింది.

ప్రతి 500 కుటుంబాలకు ఒక రేషన్ దుకాణం నెలకొల్పి, నిత్యావసర వస్తువులు తగినన్ని సరఫరా చేయాలని కోరింది. కార్మిక ప్రాంతాలలో మంచినీరు, విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకోవాలని కూడా అభ్యర్థించింది

ఇటీవల రోడ్ ప్రమాదంలో మృతి చెందిన ఖమ్మంజిల్లావాసి సమావేశం గాఢ సంతాపం వ్యక్తం చేసింది. మాజీ రక్షణ మంత్రి శ్రీ పి కె కృష్ణమూర్తి మృతిపట్ల కూడా సంతాపం వ్యక్తపరిచారు

శాసనసభ్యుడు శ్రీ కాశయ్య ప్రకటన

వారిశ్రామిక పట్టణమైన కొత్తగూడెంలో ఖమ్మం జిల్లాలో సుమారు 80 వేలమంది ప్రజలు అంధకారంలో నివసిస్తున్నారని శాసనసభ్యుడు శ్రీ చేకూరి కాశయ్య నిన్న ఒక ప్రకట

సినిమా థియేటర్-వారం చొప్పున అద్దెకు

సర్కారు జిల్లాలలోని "ఎ" క్లాసు సెంటరులో మంచి వ్యాపార కూడలిలో, చాల మంచి రన్నింగ్ కండిషన్‌లోవున్న పేరు పొందిన సినిమాథియేటర్ జనరేటింగ్‌సెట్‌తో విక్లీ రెంటల్‌కు లభించగలదు. ఒక లక్ష రూపాయలు డిపాజిట్ కట్టగలిగిన, ఆసక్తికలవారు బాక్స్ నెం. 136, C/o ఆంధ్రజ్యోతి, విజయవాడ-10 కు వ్రాయవచ్చును.

పాములపాటి బుచ్చినాయుడు కళాశాల,

నిడుబ్రోలు

లోగడ తెలియవర్చబడిన కాంబినేషన్స్‌కు అదనంగా, దిగువ తెలియవర్చబడిన కాంబినేషన్‌లలో మరియు బి. ఎస్సి. కోర్సులలోకూడా కళాశాలలో బోధన జరుగును

(I) జీయాలజీ (మెయిన్), ఫిజిక్స్ & లెక్కలు (యూనివ్లర్సిటీ).

(II) ఫిజిక్స్ (మెయిన్) లెక్కలు & జీయాలజీ (యూనివ్లర్సిటీ).

ఈ 1974-75 విద్యా సంవత్సరమునకు దరఖాస్తులు నిర్ణీతపారములో కళాశాల కార్యాలయమునకు 15-10-74 తేదీ నాటికి లేదా ఆలోపు చేరునట్లు కోరబడుచున్నవి. దరఖాస్తు పారములకు రు. 2/- లు నగదుగా లేక రు 3-50 మనీఆర్డరు ద్వారాగాని చెల్లించి కాలేజీ కార్యాలయము నుండి పొందవచ్చును.

నిడుబ్రోలు 7-10-74

ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్.
పి. బి. ఎస్. కళాశాల, నిడుబ్రోలు.

రివర్‌సైడ్

Riverside

క్రిమి నాశక మందులు
మరియు ఎఱువులు
అంబర్‌నాథ్ (వెస్ట్), థాణా జిల్లా.

M/s కల్పతరు హైబ్రిడ్ సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్

హెడ్ ఆఫీసు: బాగ్బాన్ రోడ్, కర్నూలు: 518001

రీజినల్ ఆఫీస్: ఏలూరు రోడ్డు, విజయవాడ-520002

పాడి పశువులకు సమానమైన, ప్రఖ్యాతి గాంచిన క్రిమినాశక మందులకు ఆంధ్రప్రదేశ్‌లో డిస్ట్రిబ్యూటర్లుగా నియమించారని తెలుపుటకు సంతోషిస్తున్నాము

[స్టాకిస్టుల కొఱకు సంప్రదించండి]

ఆగ్నేయ రైల్వే

1-10-1974 నుంచి అమలుకు రాగల ఆల్ ఇండియా టైమ్‌టేబుల్‌లోని ఆగ్నేయ రైల్వే విభాగానికి సవరణ

టేబుల్ నెం		రైలు నెం	స్టేషన్		తరవండి	దీనికి బదులుగా
1	ఏ	ఎం, 6	బెంగల్	పోక	5 50	5 50
..		..	బొరియా	పోక	5 09	6 07
2		2	హౌరా	పోక	19 00	19 15
..		.	రూర్కెలా	రాక	2 25	25
..			తటనగర్	పోక	8 17	7 17
2	ఏ	410	బిల్లాయ్‌నగర్	పోక	10 23	10 15
..			బిల్లాయ్ పి హౌస్	పోక	—	10 23
.		438	బిలాస్‌పూర్	పోక	7 0	6 45
..		.	గదోరా	పోక	7 11	7 0
..		..	కైరాంనగర్	పోక	7 25	7 15
..		..	కోట్మీ సోనార్ రోడ్	పోక	7 36	7 26
..			ఆకల్‌రా	పోక	7 49	7 38
..			సైలా	పోక	8 8	8 0
..		.	చంపా	రాక	8 30	8 20
				పోక	9 25	8 30
.		4 0	టాటానగర్.	పోక	19 20	19 0
..			ఆసన్‌సోల్.	పోక	19 31	19 11
..			రాణాఘాట్	పోక	19 48	19 28
..		..	గలుడీ	పోక	19 58	19 38
..			పటిలా	పోక	20 18	19 58
		.	దల్లూపూర్	పోక	20 31	20 11
			కోకపారా	పోక	20 47	20.27
..			బమురియా	పోక	20 1	20.41
.		.	గిద్ని	పోక	21 17	20.57
.		.	జర్గాం	పోక	21 31	21.13
			బన్‌పాల్ రోడ్	పోక	21 43	21.23
	..	.	ఝర్సిగూడా	పోక	21 53	21.33
	..	.	కలెక్టింగా	పోక	22 9	21.49
			బరగాంపూర్	రాక	22 30	22 10
17	12	411	రాజఖరీకా	పోక	10 0	10.38
60	18	455	రెవాడోడ్	పోక	12 5	11.40
..			కోర్బా	పోక	12 26	11.58
55	24	359	హౌరా	పోక	12 30	12.35
		465	కెంపుసరా	పోక	4 42	4.46
57	.	45	వాల్తేరు జంక్	రాక	8 10	తెలియదు
				పోక	9 10	లేదు
..			హైదరాబాద్	రాక	6 0	5.45
.		313	విజయనగరం	రాక	12 55	తెలియదు
				పోక	13 10	లేదు
58	24ఏ	46	హైదరాబాద్.	పోక	21.40	21.10
..		90	మద్రాసు.	పోక	13.50	13 35
80		360	బరగ్‌పూర్.	రాక	11.00	తెలియదు
				పోక	11.25	లేదు
	..		హౌరా	రాక	14.55	14.44
81	25	359	కనాస్ రోడ్.	పోక	7.51	8.1
87	25ఏ	46	ఖుర్దా రోడ్.	పోక	16.25	11.25
62	25ఏ	4	పూరి.	పోక	4.50	6.25
			బాలాసోర్ పట్‌పూర్.	పోక	5.1	6.36
..	.		ఖరగపూర్ పి. హెచ్.		5.28	6.44
			సాలిగాపూర్.		5.38	6.56
			బిష్ణుపుర్ తుంపూర్ పి. హెచ్.		6.17	7.23
	..	..	తెలాంగ్.		6.30	7.35
	..	..	మోటారి.		6.44	7.47
	..	..	ఖుర్దా రోడ్.	రాక	7.10	8.10

చీఫ్ ఆపరేటింగ్ సూపరింటెండెంట్.

Printed and Published by K.L.N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-10. Editor Narla Venkateswara Rao

ప్రాచ్యభాషల అభివృద్ధికి కృషి

న్యాయశాఖ మంత్రి శ్రీ అసిఫ్ పాషా హామీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 8—రాష్ట్రంలో ప్రాచ్యభాషల అభివృద్ధికి ప్రభుత్వం చేయతగిన కృషి చేస్తుందని న్యాయశాఖ మంత్రి శ్రీ అసిఫ్‌పాషా మిన్న సాయంత్రం గాంధీ భవన్‌లో ఓరియెంటల్ గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ రాష్ట్ర స్థాయి పదస్సులో హామీ యిచ్చారు.

శ్రీ సి.హెచ్. వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు.

సర్కేశ్‌వద్ద మినీ బస్ ప్రమాదంలో మరణించిన జర్నలిస్టులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ ఈ సమావేశం తీర్మానించింది.

అసోసియేషన్ అధ్యక్షుడుగా శ్రీ నజీర్ అహ్మద్ తిరిగి ఎన్నికయ్యారు.

హైదరాబాద్ వద్ద హైస్పీడ్ డ్రైవ్ టర్‌బైన్స్

ఉత్పత్తికి అనుమతి

న్యూఢిల్లీ, అక్టోబరు 8— హైదరాబాద్‌లో భారత విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీలో హైస్పీడ్ డ్రైవ్ టర్‌బైన్ నిర్మాణానికి పబ్లిక్ రంగంలో పెట్టుబడుల సంస్థ అనుమతించింది.

ఈ విభాగం నిర్మాణానికి 4.85 కోట్లు కాగలదు. దానిలో 2.32 కోట్ల విదేశీమారక ద్రవ్యం వుంటుంది.

ఎరువుల ఫ్యాక్టరీలకు అవసరమైన ఈ యంత్రాలను తయారుచేయడం వలన విదేశ ద్రవ్యం పొదుపుకాగలదు.

గోదావరిపై రైలు-రోడ్డు వంతెన

హైదరాబాద్, అక్టోబరు 8—రాజమండ్రివద్ద గోదావరిపై నిర్మించిన రైలు-రోడ్డు వంతెనకు ఈ నెల మూడవవారంలో రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీఅహ్మద్ ప్రారంభోత్సవంచేసే సూచనలు వున్నాయి.

ఈ వంతెన నిర్మాణానికి 12.5 కోట్లు వ్యయంఅయింది. వంతెనపూర్తికి దాదాపు నది సంవత్సరాలు పట్టింది.

ఈ వంతెన పొడవు రెండు మైళ్ళు. ఉత్తర, దక్షిణ దేశాల రవాణాకు ప్రధాన మైన అవరోధాలలో ఒకదానిని ఈ వంతెన వల్ల అధిగమించడం జరుగుతుంది.

డేవిస్‌కప్ ఫైనల్స్‌పట్ల ఇండియా వైఖరికి హర్షం

న్యూయార్క్, అక్టోబర్ 8— దక్షిణ ఆఫ్రికా జాతి వివక్షణ విధానానికి బదులుగా డేవిస్‌కప్ ఫైనల్స్‌లో ఆ దేశంతో ఆడరాదన్న ఇండియా నిర్ణయాన్ని వర్ణ వివక్షణపై ఐక్యరాజ్యసమితి సంఘం హర్షించింది.

ఈ నిర్ణయాన్ని గొప్ప సంతృప్తితో తమ సంఘం అంగీకరించిందని సంఘం ఛైర్మన్, నైజీరియా రాయబారి ఇడ్విన్ ఒజెబె ఒగ్బు పేర్కొన్నారు.

అఖిలభారత లాన్‌టెన్నిస్ సమాఖ్య ఈ విషయంలో గైకొన్న నిర్ణయం క్రీడలలో వర్ణవివక్షణ పనికిరాదన్న ఒలింపిక్ సూత్రాలకు అనుగుణంగా వున్నదని ఆయన అన్నారు. వర్ణవివక్షణతో ఎన్నిక చేసిన దక్షిణఆఫ్రికా క్రీడాబృందాన్ని బహిష్కరించాలన్న సమితి తీర్మానానికి కూడా ఇది అనుగుణంగా వున్నదని అన్నారు.

ఇండియా తన నిర్ణయాన్ని మార్చుకోవాలని డేవిస్‌కప్ మేనేజింగ్ కమిటీ బ్రిటిష్ సెక్రటరీ బాసిల్ రేఒత్తిడి తెచ్చినట్టు అమెరికా ఇంటర్నేషనల్ లాన్‌టెన్నిస్ అధ్యక్షుడు దక్షిణ ఆఫ్రికాతో ఆడకపోతే ఇండియా అభిశంసనను ఎదుర్కొనవలసి వస్తుందన్నట్టు వెలువడిన వార్తలు తన దృష్టికి వచ్చాయని ఒగ్బు పేర్కొన్నారు

డేవిస్‌కప్ ఫైనల్స్‌లో దక్షిణ ఆఫ్రికాతో ఆడరాదని ఇండియా నిర్ణయించడం వల్ల టెన్నిస్‌లో అత్యున్నత స్థానాన్ని దక్షిణ ఆఫ్రికాకు కలుగుతున్నట్టు అయింది.

రోమ్‌లో డేవిస్‌కప్ దేశాల సమావేశం

న్యూఢిల్లీ, అక్టోబర్ 8— దక్షిణ ఆఫ్రికాతో డేవిస్‌కప్ ఫైనల్స్ ఆడరాదని భారత దేశం గైకొన్న నిర్ణయం పలితంగా ఏర్పడిన ప్రతిష్టంభనను గురించి చర్చించడానికి వచ్చే నెల రోమ్ నగరంలో డేవిస్‌కప్ దేశాల సమావేశం కానున్నాయి.

మధురైలో క్రీడోత్సవాలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 8— డిసెంబర్ 13, 14, 15 తేదీలలో మధురైలో నిర్వహించనున్న భారత ఓపెన్ ఎథ్లెటిక్ మీట్‌లో పాల్గొనడానికి అయిదు దేశాలు సూత్రప్రాయంగా అంగీకరించాయి. ఆ దేశాల పేర్లు: ఇరాన్, మలేసియా, థాయిలాండ్, శ్రీలంక, సింగపూర్.

బ్యాడ్మింటన్ పోటీలు

మీరట్, అక్టోబర్ 8—ఉత్తరమండలం ఇంటర్ యూనివర్సిటీ మెన్స్ బ్యాడ్మింటన్ పోటీలలో ఢిల్లీ యూనివర్సిటీ మీరట్‌ను ఓడించి క్వార్టర్-ఫైనల్స్‌కు చేరుకున్నది.

పంజాబ్ యూనివర్సిటీ మీరట్‌ను ఓడించింది.

పశ్చిమ మండలం పోటీలో ఇందోర్ యూనివర్సిటీ బరోడా యూనివర్సిటీని ఇందోర్‌లో మొన్న జరిగిన బ్యాడ్మింటన్ పోటీలో ఓడించింది.

శివాజీ యూనివర్సిటీని ఓడించి పూనా ఫైనల్స్‌కు చేరుకున్నది.

ఢిల్లీ జట్టుపై పంజాబ్ విజయం

గ్రామీణ హాకీ పోటీలలో

పరంగర్, అక్టోబర్ 8— ఇక్కడ జరుగుతున్న అఖిలభారత గ్రామీణ హాకీ పోటీలలో నిన్న రెండవ రోజున పంజాబ్ జట్టు 12-0 స్కోరుతో ఢిల్లీని ఓడించింది.

ఆంధ్రప్రదేశ్, బీహారు మధ్య పోటీ డ్రాగా ముగిసింది.

అమృత్‌రాజ్ గెలుపు

మాడ్రిడ్, అక్టోబర్ 8—ఇంటర్నేషనల్ గ్రాండ్‌ప్రిక్స్ సిరీస్‌లో భాగమైన మూడవ మేరియా టెన్నిస్ ట్రోఫీ పోటీలో ఇండియాకు చెందిన ఆనంద్ అమృత్‌రాజ్, బ్రిటన్‌కు చెందిన ఎం. పారెల్‌ను ఓడించి రెండవ రౌండులో ప్రవేశించాడు.

అయితే, స్పానిష్ క్రీడాకారుడు కెబిడా విజయఅమృత్‌రాజ్‌ను ఓడించాడు.

కృష్ణాజిల్లా బాస్కెట్‌బాల్ బృందం వివరాలు

విజయవాడ, అక్టోబర్ 8— నవంబర్ 8, 10 తేదీలలో విజయవాడలో జరుగనున్న పోటీలలో కృష్ణాజిల్లా గ్రామీణ బృందం తరపున పాల్గొనేందుకు ఈ కింది వారిని ఎన్నిక చేసినట్టు జిల్లా క్రీడామండలి సెక్రటరీ కమిటీ కార్యదర్శి శ్రీ జి. ఎస్. ప్రకాశరావు తెలియచేశారు.

బాలురు: టి. వెంకటేశ్వరరావు, ఎస్. వెంకటేశ్వరరావు, బి. వి. రాములు, బి.ఎస్. రాబర్ట్, బి. రామమోహన్, డి. సత్యనారాయణ, వి. కిశోర్, జె. రమేశ్, వి.జోసెఫ్, ఎ. మహమ్మద్.

బాలికలు: కె. ఎల్. రామసుబ్బమ్మ, బి. గ్లోరీ మార్గరెట్, జె.ఎస్. కామేశ్వరి, కె. ఆర్. లక్ష్మిజి, డి.సత్యవాణిలక్ష్మి, వి. కృష్ణకుమారి, ఎ. సుజాత, ఎ. సత్యవతి, ఎ. నాగమణి, జె. జ్యోతి.

శ్రీకాకుళం జిల్లాలో దుర్భిక్ష కార్యక్రమాలకు రెండుకోట్లు

మంజూరుకు ముఖ్యమంత్రికి విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్ అక్టోబర్ 8—శ్రీకాకుళం జిల్లాలో నెలకొన్న కరవు పరిస్థితిని స్వయంగా పరిశీలించడానికి ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు ఈ నెల 15, 16 17 తేదీలలో ఆ జిల్లా పర్యటనకు కార్యక్రమం రూపొందించుచున్నారు

జిల్లాలో దుర్భిక్ష కార్యక్రమాలకు 10 లక్షల రూపాయలు ఋణ సౌకరాలు కల్పించడానికి 15 లక్షలు మంజూరు చేయడం జరిగిందని, అవసరమైతే మరింతడబ్బు కేటాయించగలమని నిన్న తనను కలుసుకున్న కాసనసభ్యుడు శ్రీ మజ్జి తులసీదాసుకు ముఖ్యమంత్రి హామీయిచ్చారు.

జిల్లాను కరవు ప్రాంతంగా ప్రకటించి వెంటనే దుర్భిక్ష కార్యక్రమాలు అమలు జరిపేందుకు రెండు కోట్ల రూపాయలు మంజూరు చేయాలని శ్రీ తులసీదాసు ముఖ్యమంత్రిని కోరారు.

ఈ సంవత్సరం ఇంతవరకు వర్షాలు లేక, మంచన, సోంపేట, ఇచ్ఛాపురం, పెక్కులి, కోటబొమ్మాళి, నరసన్నపేట, వాత ఎట్టుం మొదలైన ప్రాంతాలలో ఎంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని కసినం ఎత్తులు దాటానికి నీరు లేకుండా పాయిందని శ్రీ తులసీదాసు తెలియజేశారు

జిల్లాలో వ్రస్తుతంవున్న పాక దూనాల సంఖ్య పెంచవలసి వున్నవాటికి దానం తరిలగలిన విధంగా చేయాలని ఆయన కోరారు

జనవరి నుంచి పూనంస్కరణలు అమలుజరుపుతామని ముఖ్యమంత్రి చేసిన ప్రకటనపట్ల హర్షం వ్యక్తం చేస్తూ, శ్రీ తులసీదాసు నడోక ప్రకటన చేశారు.

సంస్కరణల అమలుకు ఒక "అవరణ కమిటీ" నియమించాలని, చిత్తశుద్ధి కలిగిన అనధికారులతో ట్రిబ్యునల్స్‌ను ఏర్పాటు చేయాలని శ్రీ తులసీదాసు సూచించారు

రైతులకు భూమి తనఖా బ్యాంకి ఋణాలు

సులభంగా లభ్యం అయ్యేట్టు చూడడానికి చర్యలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్ అక్టోబర్ 8— భూమి తనఖా బ్యాంకులు రైతులకు ఋణాలు ఇచ్చే ఎర్పాటులను సులభం చేయడానికి చర్యలు తీసుకోవలసినట్టు సహకార కేంద్ర భూమి తనఖా బ్యాంకు చైర్మన్ దార్వభట్ల స్వీకరించిన శ్రీ బి. రత్నసభాపతి తెలియజేశారు.

రైతు దరఖాస్తు పెట్టిన 20 రోజులలోగా ఋణం పొందేటట్టు చూడడం తన ఉద్దేశమని ఆయన చెప్పారు. ప్రస్తుతం ఇందుకు రెండు నెలలు పడుతున్నది.

ఇంతవరకు పెద్ద మొత్తాలలో ఋణాలు తీసుకొంటున్న పెద్దపెద్ద భూఖామందులకు బదులుగా చిన్నచిన్న రైతులకు, బలహీన వర్గాలవారికి ఋణ సౌకర్యాలు కల్పించడం తమ అభిమతమని కూడా ఆయన తెలియచేశారు.

కాకినాడలో వెయ్యిమంది గ్రామాధికారుల ప్రదర్శన

వెంటనే సమస్యలు పరిష్కరించాలని కోరుతూ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కాకినాడ, అక్టోబర్ 8— నిన్న సుమారు వెయ్యిమంది గ్రామాధికారులు, కార్యకర్తలు ఎట్టుణంలో బంగారు సత్రంనుంచి జిల్లా కలెక్టరు కార్యాలయం వరకు మౌన ప్రదర్శన జరిపారు. ప్రదర్శనకు తూర్పు గోదావరి జిల్లా గ్రామాధికారుల సంఘం అధ్యక్షుడు శ్రీ ముమ్మిడి సూర్యారావు నాయకత్వం వహించారు.

వేతనాల హెచ్చింపు, అదనపు డ్యూటీలకు అదనపు ప్రతిఫలం ఇవ్వాలని, జాతీయీకృత గ్రామోద్యోగుల సర్వీసులు క్రమబద్ధం చేయాలని, పని భారం తగ్గించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ ప్రొవిన్షియల్ విలేజ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఇచ్చిన పిలుపుపై ఈ ప్రదర్శన జరిగింది.

కలెక్టరు పి. ఎ.కు శ్రీ ముమ్మిడి సూర్యారావు వినతి పత్రం సమర్పించారు.

విశాఖలో పెద్ద వాణిజ్య నౌక నిర్మాణం ప్రారంభం

విశాఖపట్నం, అక్టోబరు 8— 13,400 టన్నుల బరువు మోయగల సరకుల నౌక నిర్మాణానికి సంబంధించి నిన్న ఇక్కడి హిందూస్థాన్ షిప్‌యార్డులో శ్రీకారంచుట్టారు.

ఇండియన్ స్టీమ్ షిప్ కంపెనీ ఆర్డరు ఇచ్చిన రెండు నౌకలలో ఇది మొదటిదని నిన్న విశదపరచిన పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

ఈ రెండు నౌకలు, ప్రస్తుతం ఇక్కడి నౌకా కేంద్రంలో నిర్మితమవుతున్న వి.వి. 170 రకం నౌకల వంటివే.

ఈ నౌకకు రాంచీలోని గార్డనరీచ్ వర్క్‌షాపులో తయారైన కె. జడ్. ఎన్‌జిలోని జి ఆర్.డబ్ల్యు/మాన్ ప్రొపల్షన్ ఇంజన్ బిగిస్తారు. స్వదేశంలో తయారైన ఇంజన్ బిగిస్తున్న తొలి నౌకలలో ఇదే మొదటిది.

ఇండియన్ స్టీమ్‌షిప్ కంపెనీ విశాఖ నౌకా నిర్మాణ కేంద్రంలో, 21 800 డి.డబ్ల్యు.టి. నౌకలు మరి రెండు నిర్మించడానికి ఆర్డరు ఇవ్వాలని నిర్ణయించింది.

విపణివీథి

బంగారం, వెండి

బొంబాయి, అక్టోబరు 8—	
బంగారం స్టాండర్డ్	504-00
.. ప్రీమియమ్	494-00
.. సావరిన్	390-00
వెండి (996)	1145-00
.. (916)	1130-00
మద్రాసు, అక్టోబరు 8—	
బంగారం సావరిన్	390-00
వెండి కిలో	1160-00
.. పదిగ్రాములు	11-70

అపరాలు

విజయవాడ, అక్టోబరు 8—	
మినుములు క్వింటాల్	190-00
పెసలు	190-00
కందులు	270-00
ధనియాలు	375-00
వెనగలు	226-00

నూనెలు

కొబ్బరినూనె డబ్బా	190-00
నువ్వులనూనె (పది కిలోలు)	92-03
వేరుసెనగ నూనె	840-00

చక్కెర

మద్రాసులో	442-00 445-00

శ్రీతారవాణి

గురువారం, అక్టోబర్ 10

విజయవాడ

ఉ॥ 8-20 గుంటుపల్లి రామమూర్తి: నాదస్వరం. మ॥ 11-45 పాతకాలంనుకు. 12.05 బెంబై వైద్యనాథ భాగవతార్. 12.40 కార్మికుల కార్యక్రమం. 1-20 చిత్రతరంగిణి. 1.30 గ్రామలక్ష్మి. సా॥ 6-20 చిత్రతరంగిణి. 6-30 జానపద గేయాలు. 7.00 రసమాధురి. 7.15 నూనె గింజలు: 2 వ భాగం. 7.45 యువవాణి. 8-30 లలిత సంగీతం. 9-15 కె. కుమార శేఖర్: ఆంగ్ల ప్రసంగం.

హైదరాబాద్ — ఎ

ఉ॥ 6-45 సూక్తిముక్తావళి: ఎ. రాజేశ్వరశర్మ. 6-55 అంతర్జాతీయ సమీక్షణం. 7-30 లలిత సంగీతం: లక్ష్మి, వసంత. 7.45 పి. చెల్లప్ప. మ॥ 12-05 ఈనాటి శంకరశాస్త్రి: వీణ. 1-10 చిత్రసీమ. సా॥ 7-15 జాన్న సాగులో నా అనుభవం. 7.45 చిత్రసీమ. 8.00 పుస్తక పరిచయం: బి. కృష్ణమూర్తి. 8-15 లలిత సంగీతం: కనకవల్లి బృందగానం. 8-35 గర్భిణీ స్త్రీలు-ఆరోగ్య పరిరక్షణ ప్రసంగం: డాక్టరు జి. భారతి. 8-45 జానపదగేయాలు. 9-30 ప్రతిబింబాలు-కథానిక రచన: డాక్టరు ఎస్. సుదర్శనం. స్కెచ్: రవి భారతి. 10-00 అఖిలభారత రూపకం.

హైదరాబాద్ — బి

ఉ॥ 7-05 లలిత సంగీతం: కె. రుక్మిణీదేవి. 7-30 ఫిల్మిగానే. 8-10 చిత్రసీమ. మ॥ 2-50 సుగంధసంగీత్: అల్పనా టెనర్జీ, ఉత్పలసేన్. సతినాథ్ ముఖర్జీ. అనితా తల్వార్. సా॥ 5-30 ఎ. సుకన్య. కె. గిరిజ. 5-45 చిత్రసీమ. 6-40 ఆప్ కీ పసంద్. 7-05 హనుమంతరావు: తబ్లా. 8-35 సుగంధసంగీత్: నారాయణ్ దత్ బృందగానం. శాంతి హీరానంద్.

మద్రాసు — ఎ

ఉ॥ 6-35 సంగీతామృతం: మదురై మణి అయ్యర్. 7.45 చిత్రగానం. 8-00 ఆర్. కె. వెంకట్రామశాస్త్రి. వి. సేతురామయ్య: వయోలిన్ యుగళం. పాల్ఘాట్ కె. కుంజుమణి: మృదంగం. మ॥ 12-02 లక్ష్మీ కృష్ణమూర్తి. 12-30 అరియక్కుడి రామానుజ అయ్యంగార్. 1.00 చిత్రగానం. 1.30 ఎం. ఎస్. విశ్వనాథన్. 2-30 లక్ష్మీ కృష్ణమూర్తి. సా॥ 5-10 టి. ఎస్. వేంబు అయ్యర్. 6-05 చిత్రగానం. 7-05 అసెంబ్లీ సమావేశాలపై విమర్శనం. 8-00 ఎస్. వై. లక్ష్మి. 10-00 నియాజ్ అహమద్‌ఖాన్. ఖయాల్ అహమద్‌ఖాన్. 10-30 చిత్రగానం.

మద్రాసు — బి

ఉ॥ 7.45 ఎస్. పి. కృష్ణన్. కనయ సిల్లార్ ఎం. ఎ. పజీద్. మ॥ 1-30 సమాధానంతరి. సా॥ 4-30 పాశ్చాత్య సంగీతం. 5-00 క్రీడారంగం. 6-30 యువవాణి. 9-15 స్పాట్‌లైట్. 9-30 పాశ్చాత్య సంగీతం.

మంచి సినిమా థియేటర్-అమ్మకం

సర్కారు జిల్లాలలోని "ఎ" క్లాసు సెంటరులో పూర్తిగా రెనావేట్ చేయబడిన ప్రఖ్యాత సినిమా థియేటర్ జనరేటింగ్ సెట్‌తో అమ్మకమునకు కలదు.

రు. 5 లక్షలకు కొనగలిగిన వారు మాత్రమే సంప్రతింపవలయును. కొనగోలుదారు థియేటర్ నిర్వహణకు ఒక పైస అయినా పెట్టుబడి పెట్టనవసరం లేదు.

బాక్స్ నెం. 135, C/o ఆంధ్రజ్యోతి, విజయవాడ-10

సిల్వర్ ప్రిన్స్

చేసిన వాగ్దానాలను నిలబెట్టుకొనే బ్లేడ్...
నున్నని శుభ్రమైన క్షౌరాలను
సమకూర్చే బ్లేడ్



సిల్వర్ ప్రిన్స్
క్షౌరం చేసుకొన్న ప్రతివారి
ఆనందానుభూతినిపొందును

Grams.6.71.

ఎంచుకో! మించిపో!!

'శ్రీ గిరిజా గైడ్సు'

3 4 5 తరగతులకు చాలమంచివి!
మూల్యాంక పద్ధతి అదనంగా
చేర్చబడినది!
వెల రూ 2-50 2-75 3-50
ప్రచురణ
శ్రీ గిరిజా పబ్లికేషన్సు
విజయవాడ-1

ఆంధ్రప్రదేశ్ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్, హైదరాబాదు

టెండరు నోటీసు

ఈ క్రింద నుదహరించబడిన పనులకు ఎలక్ట్రికల్ వర్క్సు డిపార్టుమెంటుతోగాని మిలిటరీ ఇంజనీరింగ్ సర్వీసెస్‌తోగాని రైల్వేలు లేక పబ్లిక్ కంపెనీలతోగాని రిజిష్టరు కాబడిన కాంట్రాక్టర్లు పద్దమండి సీల్డు టెండరులు కోరబడుతున్నవి

వ నెం	పని పేరు	పనియొక్క సుమారు విలువ	టెండరు షెడ్యూలు ఖరీదు	ఎర్నెస్టు మనీ డిపాజిట్	కాంట్రాక్టు వ్యవధి	పని పూర్తి కియు కాలము	టెండరు ఎత్తములు దొరుకు చోటు
(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)	(8)
I	ఎలెక్ట్రికల్ వర్క్సు: కర్నూలు జిల్లాలోని జగిత్యాల్ వద్ద గోదావరి నదిపై కట్టిన	1 14 000	రు 0 10	రు 2 300	K 2	6 నెలలు	టెండరు ఎత్తములను ఆంధ్రప్రదేశ్ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ 5 9 13 సైఫాబాద్ హైదరాబాద్-4 వారి పద్దమండి వ్యక్తిగతముగానైనా పోస్టుద్వారాగాని ఆఫీసు పనిచేయు దినములలో పనిచేయు వేళలయందు 5-10-74 నుండి 17-10-74 వ తేదీ వరకు పొందవచ్చును. టెండరు షెడ్యూలుయొక్క విలువను మేనేజింగు డైరెక్టరు, ఆంధ్రప్రదేశ్ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ వారిపేర డిమాండు డ్రాఫ్టు తీసుకొనిగాని లేదా డబ్బు రూపములోగాని చెల్లించి పంపగలరు.
II	రోలింగు షట్టర్లు కాకినాడ మరియు జగిత్యాలలో 6'×10' నాణ్యమైన రోలింగు షట్టర్లు మరియు 6'×10' ల మిడుకు కొను గేట్లు తయారుచేయుట సరఫరా చేయుట మరియు వాటి స్థానములందు బిగించుట	—	25-75	950	K 2	6 నెలలు	

2. టెండర్లను సీలు చేయబడిన టెండరు కవర్లు మేనేజింగు డైరెక్టరు, ఆంధ్రప్రదేశ్ స్టేట్ వేర్ హౌసింగు కార్పొరేషన్ H. No. 5-7-13. కైగ్ మోర్, సైఫాబాద్, హైదరాబాద్-500004వారిచే 17-10-1974న సాయంత్రము 3-00 గంటలవరకు పోస్టుద్వారాగాని వ్యక్తిగతముగాగాని తీసికొనబడును. అదేరోజున టెండరు సాయంత్రం 3-30 గం.లకు తెరువబడును. టెండరు దారులుగాని లేక వారిచే యధావిధిగా అధికార మియ్యబడినవారుగాని టెండరులను తెరుచునప్పుడు అచ్చట హాజరగుటకు అనుమతింపబడుదురు.

3. టెండరు పత్రముల యొక్క విలువ పనియు ఎర్నెస్టుమనీ డిపాజిట్లను డబ్బు రూపమునగాని డిమాండు డ్రాఫ్టుద్వారాగాని చెల్లింప వచ్చును.

4. టెండరుదారులు పాన్సీ సర్టిఫికెటు ఇన్‌కంటాక్సు మరియు సేలుటాక్సు సర్టిఫికెట్లను జతపరచవలెను. లేనిచో వారి యొక్క టెండర్లు అనుమతింపబడవు.

5. ఏక టెండరునుగాని లేక అన్ని టెండర్లనుగాని ఏ కారణము చూపక నిరాకరించుటకు మేనేజింగ్ డైరెక్టరు వారికి హక్కు కలిగియున్నది.

6. స్వీకరించబడిన తారీఖు నుండి 15 దినముల లోపు పని ప్రారంభించని ఎడల వారి యొక్క కాంట్రాక్టు ఎర్నెస్టుమనీ డిపాజిట్టును జప్తుచేయు రద్దుచేయబడును.

7. M. D. S. ప్రకారం పని జరపవలెను.

మేనేజింగ్ డైరెక్టర్.